ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

బుధవారం 17, ఆగష్టు 2022 16 పేజీలు



# సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతం

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం చేపట్టిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమం విజయవంతమైంది. అన్నిగ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఆయా గ్రామాల పంచాయతీ పాలకవర్గాలు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. నిర్ధేశించిన సమయానికి అందరూ ఒక చోటుకు చేరుకోవాలని ఉదయమే పట్టణంలో మైక్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు సెంటర్‌కు తరలివచ్చారు. పట్టణ పౌరులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళలతో ఒక చోటుకు చేరుకుని గీతాలాపన చేశారు.

**పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు**

వివరాలు లోపలి పేజీల్లో





పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం

2 లో..

# ఉద్రిక్తతల నడుమ సీఎల్పీ బృందం పర్యటన

- సీఎల్పీ కాన్వాయిను అడ్డుకున్న పోలీసులు
- మావోయిస్టు ప్రభావితం, వరదల వల్ల వెనుతిరగాలని పోలీసుల విజ్ఞప్తి
- పోలీసులు అడ్డుకోవడంతో మణుగూరు క్రాస్ రోడ్డు వద్ద బైఠాయించిన సీఎల్పీ బృందం
- సీఎల్పీ బృందాన్ని అరెస్టు చేసిన పోలీసులు
- ఇల్లందు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం : భట్టి



ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో భట్టి, శ్రీధర్‌బాబు, సీతక్క, జీవన్‌రెడ్డి

## మళ్లీ ఉప్పొంగిన గోదావరి

-జలదిగ్బంధంలో జాతీయ రహదారులు

-చివరి ప్రమాద హెచ్చరిక జారీ

-అప్రమత్తమైన జిల్లా యంత్రాంగం



6లో...



2 లో..

# గిరిజన గ్రామాల మధ్య.. భూ వివాదం

- గ్రామాల్లో 144 సెక్షన్ విధించిన పోలీసులు
- ఏడాది కాలంగా కొనసాగుతున్న గొడవలు
- ఇరువర్గాల మధ్య దాడులు
- పలువురికి గాయాలు
- పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలు ఫిర్యాదు



# తమ్మినేని కృష్ణయ్యకు.. కన్నీటి వీడ్కోలు

## అంతిమ యాత్రకు భారీగా తరలివచ్చిన అభిమానులు

- జనసంద్రమైన తెల్దారుపల్లి
- పాడె మోసిన మాజీ మంత్రి తుమ్మల
- పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు?
- హత్యకు భారీ డీల్ కుదిరినట్టు ఆరోపణలు

సోమవారం హత్యకు గురైన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వగ్రామమైన తెల్దారుపల్లిలో ముగిశాయి. కడచూపు కోసం భారీగా అభిమానులు తరలిరావడంతో తెల్దారుపల్లి గ్రామం జనసంద్రాన్ని తలపించింది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తన ప్రధాన అనుచరుడైన కృష్ణయ్య పాడె మోస్తూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియలు సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్ పర్యవేక్షణలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త





2 లో..

# ఉద్రిక్తతల నడుమ సీఎల్పీ బృందం పర్యటన

**భద్రాచలం/దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో సీఎల్పీ బృందం పర్యటన భద్రాచలంలో ఉద్రిక్తత వాతావరణాన్ని తలపించింది. పర్యటనను పోలీసులు అడ్డుకోవడం పట్ల సీఎల్పీ నేత, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, పోలీసులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముందుగా మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, సీఎల్పీ నాయకులు శ్రీధర్, జీవన్‌రెడ్డి, బలరాం నాయక్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతమైన సుభాష్‌నగర్‌కాలనీ, పలు కాలనీలను సందర్శించారు. ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెం మండలంలోని గోదావరి వరదల వల్ల నష్టపోయిన గ్రామాలను, దుమ్ముగూడెం గోదావరి వద్ద నిర్మిస్తున్న సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను సందర్శించేందుకు సీఎల్పీ బృందం బయలు దేరింది. దీంతో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు సీతక్క, శ్రీధర్‌బాబు, పొదెం వీరయ్య, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు దుమ్ముగూడెం మండలానికి భద్రాచలం నుండి బయలుదేరారు. భద్రాచలం శివారులో పోలీసులు సీఎల్పీ బృందాన్ని అడ్డుకుని గోదావరి వరదలు ఉధృతంగా ఉన్నాయని, దుమ్ముగూడెం మండలం నక్సల్స్ ప్రభావిత ప్రాంతమని తమ పర్యటనను రద్దు చేసుకోవాలని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. కానీ ఎట్టి పరిస్థితిల్లో దుమ్ముగూడెం మండలంలో పర్యటిస్తామని భీష్మించుకున్న సీఎల్పీ నాయకులు పోలీసుల కళ్ళుకప్పి ఆంధ్రాలో ఉన్న తునికిచెరువు మీదుగా దుమ్ముగూడెం మండలంలోని రామచంద్రునిపేట, బొచ్చుగుప్ప, నారాయణరావుపేట మీదుగా కాన్వాయి బయలు దేరింది. ఇది గమనించిన పోలీసులు దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన పాతనారాయణరావుపేట, గుర్రలబయలు మధ్య సీఎల్పీ కాన్వాయిను అడ్డుకున్నారు. తమ మాట పెడ చెవిన పెట్టి దుమ్ముగూడెం పర్యటన కొనసాగించడం సరికాదని ఏఎస్పీ రోహిత్‌రాజ్, దుమ్ముగూడెం దోమల రమేష్, భద్రాచలం సీ.ఐ నాగరాజురెడ్డి సీఎల్పీ నాయకులకు నచ్చచెప్పసాగారు. సుమారు రెండు గంటల పాటు పాతనారాయణరావుపేట, గుర్రలబయలు గ్రామాల మధ్య కాన్వాయిను నిలుపుదల చేయడంతో అడవిలో హై టెన్షన్ వాతావరణం కొనసాగింది. సీఎల్పీ బృందాన్ని దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం, మారాయిగూడెం, చెరుపల్లి,రామచంద్రునిపేట గ్రామాల మీదుగా తిరిగి భద్రాచలానికి పోలీసులు కాన్వాయిని తరలించారు. దీంతో సీఎల్పీ బృందం పర్యటన చేయకుండానే వెనుతిరిగారు. ఇదిలా ఉండగా సీఎల్పీ బృందం తమ గ్రామాలలో పర్యటిస్తుందనే సమాచారంతో సున్నంబట్టి, ఎం.కాశీనగరం, బైరాగులపాడు, వర్కేషాపు గ్రామాలకు చెందిన వరద బాధితులు, బైరాగులపాడు గ్రామం వద్ద ఎదురుచుశారు. ఎంత సేపటికి సీఎల్పీ బృందం రాకపోవడంతో చేసేదేమీ లేక తమ గ్రామాలకు అసంతృప్తితో తమ గ్రామాలకు వెనుతిరిగారు. తిరిగి భద్రాచలం చేరుకున్న బీఎస్పీ బృందం భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య అధ్యక్షతన స్థానిక కే.కే ఫంక్షన్‌హాలులో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ .. ఇటీవల గోదావరి వరదలు వచ్చి దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, పంటలను సైతం కోల్పోయారని, వారిని పరామర్శించేందుకు కాంగ్రెస్ లెజిస్లాటివ్ పార్టీ దుమ్ముగూడెం మండల పర్యటనకు వెళ్తుంటే అర్ధాంతరంగా అడవిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రభుత్వం అడ్డుకుందని, ఇది ప్రజాస్వామ్యం యొక్క గొంతునొక్కడమేనని దుయ్యబట్టారు. భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య విజ్ఞప్తి మేరకు ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం, భద్రాచలంలో సీఎల్పీ బృందం వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే ప్రభుత్వం భయపడి పర్యటనను నిలుపుదల చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. గోదావరి వరదల్లో వందలాది ఇండ్లు నేలమట్టం అయ్యాయని, గతంలో ప్రకృతి వైపరిత్యాలు వచ్చినప్పుడు కేంద్రంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాఆవాజ్‌యోజన కింద ఇండ్లు కట్టించామని, ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన కింద ఒక్క ఇండ్లు కూడా మంజూరు చేయకపోవడం ఈ ప్రభుత్వాల తీరుకు అద్దం పడుతుందని అన్నారు. శాసనసభ్యులను భద్రత కల్పించలేని పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క శాంతిభద్రతలను ఏ విధంగా కాపాడుతారో ఈ సంఘటన ద్వారా తేటతెల్లమవుతుందని, ప్రభుత్వానికి ఇది కనువిప్పు కావాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. గోదావరి వరదల వల్ల పంటలు, భూముల నష్టపోయిన రైతులను గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇన్‌ఫుడ్ సబ్సిడీ ఇచ్చేదని, ఇప్పటి ప్రభుత్వం వరద బాధిత రైతులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆరోపించారు. పోలీసులు, ప్రభుత్వం ఇటువంటి నిర్భందాలు ఎన్ని చేసినా కాంగ్రెస్ పార్టీ భయపడదని, ప్రజల పక్షాన ఉండి ప్రజాసమస్యలపై నిరంతరం గలమెత్తుతామని సీఎల్పీ నాయకులను అడ్డుకున్న తీరుపై శాసనసభలో గళమెత్తుతామని పలువురు ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సీఎల్పీ బృందం బూర్గంపహాడ్ మండలం చేరుకుని సారపాక సుందరయ్యనగర్ కాలనీలోని ముంపు ప్రాంత ప్రజలను పరామర్శించారు. కేసిఆర్ ప్రకటించిన రూ.1000కోట్లు నిధులు తక్షణమే మంజూరు చేయాలని, వరద బాధితులందరికి తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు పర్యటనను అడ్డుకోవడంతో మణుగూరు క్రాస్ రోడ్డు బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో సుమారు రెండు గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు సీఎల్పీ బృందాన్ని అరెస్టు చేసి పాల్వంచ పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొంతసమయం తరువాత కొత్తగూడెం పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు నమ్మపలికి ఇల్లందు పోలీసు స్టేషన్‌కు తరలించనున్నట్లు సమాచారం.

### సీఎల్పీ నాయకులను ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**ఇల్లందు ప్రభాతవార్త :**
భద్రాచలం నుంచి కాళేశ్వరం సందర్శనకు బయలుదేరిన సీఎల్పీ బృందాన్ని బూర్గంపాడు మండలం ముసలమడుగు ఎక్స్ రోడ్డు వద్ద అరెస్టు చేసి ఇల్లందు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ నాయకులు భట్టి విక్రమార్క, జీవన్‌రెడ్డి, శ్రీధర్‌బాబులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నాయకులను ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించారు.

## తమ్మినేని కృష్ణయ్యకు కన్నీటి వీడ్కోలు

**(మొదటి పేజీ తరువాయి..)**

అదలా ఉండగా తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో నిందితులుగా ఉన్న ఏడుగురు వ్యక్తులు ఇప్పటికే పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు ప్రచారం జరుగుతుంది. మరోవైపు కృష్ణయ్యను అతికిరాతకంగా హతమార్చిన వ్యక్తులకు భారీ స్థాయిలో ఆర్థిక వనరులు చేకూరినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లిలో హత్యకు గురైన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య అంతిమ యాత్రకు జనం భారీగా తరలి వచ్చారు. తమ నాయకుడిని కడసారి చూసుకునేందుకు జిల్లా నలుమూలల నుండి భారీగా జనం తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. కృష్ణయ్య అంతిమ యాత్ర దాదాపు మూడు గంటల పాటు కొనసాగింది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, తుమ్మల యుగేందర్, టీఆర్ఎస్ నేతలు సాదు రమేష్ రెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, బాణోత్ చంద్రావతితో పాటు ముఖ్య నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఏక్షణాన ఏం జరుగుతోందని గ్రామస్తులు రాత్రంతా కంటిమీద కునుకు లేకుండా ఇంటికే పరితమయ్యారు. మరికొందరు గ్రామం విడిచి వేరే ప్రాంతాలోన్ల తల దాచుకున్నట్టు తెలుస్తోంది. అత్యంత ప్రజాదరణ కలిగిన తమ్మినేని కృష్ణయ్యను కొందరు వ్యక్తులు అత్యంత దారుణంగా వేటకొడవళ్ళతో దాడి చేసి హతమార్చడం జిల్లాలో సంచలనం కలిగించింది. ఈ హత్య అనంతరం ప్రత్యర్థి వర్గాలు దాడికి పాల్పడి గ్రామంలో అలజడి చేసే అవకాశాలు ఉంటాయని భావించిన పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టి గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

### కేసు నమోదు

తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో కుటుంబ సభ్యుల, ప్రత్యక్ష సాక్షుల ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొదటి నింధితునిగా తమ్మినేని కోటేశ్వర్‌రావు ఉండగా షేక్ రంజాన్, జక్కంపూడి కృష్ణ, గజ్జి కృష్ణస్వామి, నూకల లింగయ్య, బండ నాగేశ్వర్‌రావు, బొడపట్ల శ్రీను, ఎల్లంపల్లి నాగయ్యలపై కేసు నమోదైంది. కాగా సదరు ఎనిమిది మంది నింధితులతో పాటు ఎఫ్ఐఆర్‌లో మరికొందరు అని కూడా నమోదు కావడంతో నిందితుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది.

### పోలీసుల అదుపులో నిందితులు ?

మాజీ మంత్రి అనుచరుడు తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురికావడంతో ఈ ఘటనలో నిందితులుగా భావిస్తున్న ఎనిమిది మందిపై ఖమ్మం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. కేసులో ఎనిమిది మంది నిందితులపై ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు కాగా వారిలో ఏడుగురు నిందితులు సోమవారం రాత్రే పోలీసుల ఎదుట లొంగిపోయినట్టు ప్రచారం జరుగుతోంది.కృష్ణయ్య హత్య కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్న నేపథ్యంలో నిందితుల లొంగుబాటు తప్పనిసరైనట్టు తెలుస్తోంది. ప్రస్తుతం హత్య కేసును విచారిస్తున్న పోలీసులు నేడోరేపో నిందితుల అరెస్ట్‌ను కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. అదలా ఉండగా కృష్ణయ్య హత్య వెనుక భారీగా నగదు చేతులు మారినట్టు కృష్ణయ్య కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తోంది.ఈ హత్యలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులకు ఆర్థిక పరంగా భారీగా నగదును ముందుగానే ముట్టజెప్పినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంలో పోలీసుల విచారణ కీలకం కానుంది.

## దబ్బకుంటపల్లి విద్యార్థులకు యూనిఫాం అందచేత

**బచ్చన్నపేట, ఆగస్టు16, ప్రభాతవార్త:**
దబ్బకుంటపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి గ్రామ సర పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు టై,బెల్ట్, ఐడీకార్డు, షూ, యూనిఫాం అందించారు. ఈకార్యక్రమానిక ముఖ్య అతిథిగా సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశానికి పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలు, అందులో చదివే విద్యార్థులని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యతప్రతీ పౌరుడిపై ఉందన్నారు. వజ్రోత్స వాల వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సహకారం, రోటరిక్లబ్ మేడ్చల్ సహాయంతో బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం, ఉపాధ్యాయులు గొట్టెకనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్, రజిత పాల్గొన్నారు.

**-బండనాగారంలో విద్యార్థులకు ఆటవస్తువుల పంపిణీ**

మండలంలోని బండనాగారం గ్రామంలో గ్రామసర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్స య్య, ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, వార్డుసభ్యుల ఆధ్వర్యంలో యుపీఎస్ స్కూల్ హెచ్‌ఎం లక్ష్మయ్య సమక్షంలో పిల్లలకు ఆటవస్తువులను అందచేశారు. సర్పంచ్ శివరాత్రి కవిత మాట్లాడుతూ పిల్లలక చదువుతోపాటు ఆటలు ఆడడం వల్ల ఎంతో మానసికంగా, శారీరకంగా పెరుగుదల ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల మధ్య భూ వివాదం

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:**
అందరూ గిరిజనులే... ఒక గ్రామం వారు గతంలో తమ భూములను పక్క గ్రామం వారికి అమ్మేసుకున్నారు... భూములు కొనుగోలు చేసిన వారు ఆ పొలాల్లో పంటలు వేసుకొని సాగు చేసుకుంటున్నారు... అయితే ఇన్ని సంవత్సరాల తరువాత మళ్లీ తమ భూములు తమకే ఇవ్వాలని... ఈ భూములు మేము ఎవరికీ అమ్మలేదని చెప్తూ ఏడాది కాలంగా గొడవలకు దిగుతున్నారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, తాము కొనుగోలు చేసిన సమయంలో రాసుకున్న అగ్రిమెంట్‌లు, అన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పినా కానీ సదరు గ్రామస్తులు మాత్రం ఊరుకోవడం లేదు... దాడులకు పాల్పడుతున్నారు... ఇన్ని రోజులు ఏదో చిన్న చిన్న గొడవలు జరుగుతున్నాయి కానీ... ఇప్పుడు ఏకంగా ఒక గ్రామం వారిపై మరో గ్రామం వారు కొట్లాటకు దిగి గాయాలు పాలు చేసుకున్నారు. ఈ సంఘటన మండలంలోని రేగళ్ల పెద్దతండా - ఉయ్యాలబడవ గ్రామాల మధ్య జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

రెండు గిరిజన గ్రామాల మధ్య భూ వివాదం మళ్లీ రాజుకోవడంతో మంగళవారం ఉదయం రేగళ్లపెద్దతండా గిరిజనులు తమ పొలాల్లో పనులు చేస్తుండగా ఉయ్యాలబడవ గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు వారిపై దాడులు చేశారు. ఈ దాడుల్లో కొందరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రేగళ్ల పెద్దతండాకు చెందిన మరికొందరు రైతులు ఉయ్యాల బడవ గ్రామానికి వెళ్లి దాడికి పాల్పడిన వారిపై ప్రతీ దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టే సమయంలో పోలీసులకు కూడా స్వల్పగాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని కొత్తగూడెం ప్రభుత్వ



ఆస్పత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సీఐ రమాకాంత్, తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులు అక్కడికి చేరుకొని గ్రామంలో 144 సెక్షన్‌ను విధించారు. రెండు రోజుల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేస్తున్నారని సీఐ తెలిపారు. ఈ విషయంపై ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**- గ్రామాల్లో 144 సెక్షన్ అమలు : ఎస్సై ప్రవీణ్**

పెద్దతండా పంచాయతీలో సుమారు వంద ఎకరాల భూమి ఉంది. గిరిజన లంబాడీల అనుభవంలోనే ఉంది. ఉయ్యాలబడవ గ్రామానికి చెందిన గిరిజన గొత్తికోయల మధ్య భూ తగాదా జరుగుతోంది. గతంలో చాలాసార్లు కేసులు నమోదు చేశాం.. మరలా వారు రాజీ కుదుర్చుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఘర్షణ తారాస్థాయికి చేరుకుంది. గొత్తికోయల్లో 10 మందికి, గిరిజన లంబాడీల్లో ఏడుగురికి గాయాలయ్యాయి. మొత్తం 8 మందిపై ఎఫ్ఆర్ఐ నమోదు చేశాం. దీంతో గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేశాం.

## జాతీయ గీతాలాపనలో పాల్గొన్న శంకర్‌నాయక్



వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకఉ ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా వైరా రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ బి.శంకర్‌నాయక్ సామూమఇక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం త్యాగం చేసిన వీరుల విజయ గాధలనే సామూమికంగా ఐకమత్యమే మన జాతికి బలమని, సమైక్య కంఠంపై కలిసిమెలిసి వర్ధిల్లే లౌకికతత్వం భారత్‌ను చెక్కుచెదరనీయకుండా చూడమని అన్నారు. దేశభక్తిని ఉండనంటే నింపుకొని నీ మట్టి సాక్షిగా ఒకటే భారతీయులమంతా సహోదరులమని చాటి చెప్పడమే సామూహిక జాతి స్వరంగా ఈ జాతీయ గీతాలాపన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, సరిత, నాగేశ్వరరావు, సురేష్, రఘు, రవాణా శాఖ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం-ప్రాణాలను కాపాడుకుందాం



వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:
యావత్ భారతదేశం 75 సంవత్సరాలు వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిశశా నిర్దేశంతో ఆగస్టు8వ తారీఖు నుంచి 22వ తారీఖరు వరకు జరిగే వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా వైరా ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పిలుపునిచ్చారు. కావున ప్రతిఒక్కరూ తమవంతుగా పాల్పంచుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఖానాపురంలో సామూహిక దేశభక్తి గీతాలాపన



వైరారూరల్,ఆగస్ట్16,ప్రభాతవార్త:
వైరా మండలం ఖానాపురం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా సామూహిక దేశభక్తి గీతాలాపనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీ వారు ఇచ్చిన పిలుపు మేరకఉ నరగామంలో జరిగిన జాతీయ గీతాలాపనలో భాగంగా ఖానాపురం నాటు కూలీలు తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని చేసినందుకు గాను ఖానాపురం గ్రామపంచాయతీ తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:
డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే రక్తదాన శిభిరంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా సర్వలిన్స్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఆరోగ్య కేంద్రంలో ఉదయం గం.9.30 నిర్వహించే రక్తదానశిభిరాన్ని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రారంభించనున్నారని పెర్కో న్నారు. డోర్నకల్ పరిధిలోని గార్ల, బయ్యారం, కురవి, మరిపెడ, దంతాలపల్లి, చిన్నగూడూరు మండ లాల పరిధి ప్రజలు, యువత 15సంవత్సరాల నుండి 50సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్కరు రాక్తదానం చేయవచ్చని సూచించారు. మీరు అందించే రక్తం మరో నిండు ప్రాణాన్ని కాపాడు తుందని, రక్తదాతలుగా నిలవాలని, ప్రజాప్రతినిధులు, పాల్గొని రక్తదాన శిభిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు దర్శించుకున్నారు. మంగళవారం మండల పర్యటనలో ఉన్న చిలకలగండి తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు మోహన్‌రెడ్డి, ముబారక్‌బాబ, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులంతా శ్రీకృష్ణ జయంతిని జరుపుకోవాలి



కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త :
యాదవులంతా సమిష్టిగా శ్రీకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్‌పిటిసి మేకల మల్లిబాబుయాదవ్ పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం పండితాపురంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈనెల 19న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా యాదవులంతా సమిష్టిగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు జరుపుకోవాలని అన్నారు.భగవద్గీత సృష్టికర్త,లోకానికి జగద్గురువు,శ్రీమహావిష్ణువు పరిపూర్ణ అవతారమైన శ్రీకృష్ణ పరమాత్మని జన్మదినం సందర్భంగా ప్రపంచమంతా వేడుకలు జరుపుకుంటున్నారని ముఖ్యంగా యాదవుల కులంలో జన్మించి యాదవ వంశానికే పేరు తెచ్చి పురుషోత్తముడైన శ్రీకృష్ణభగవానుని జన్మాష్టమి రోజు యాదవులంతా కలిసికట్టుగా ఉట్లు కొట్టే ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాకా మాత్రమే యాదవుల మనోభావాలను గుర్తించి శ్రీకృష్ణ జన్మాష్టమికి ప్రభుత్వ సెలవు దినం ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మల్లిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతల పెద్ద వెంకయ్య, మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్‌రావు, అరిపిన్ని అశోక్,చింతల చిన్నవెంకయ్య, అర్వలాల్‌కృష్ణ, అరవ బాబు, మేకల మహేష్‌బాబు, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త
విద్యుద్ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన బానోతు ఇస్తారికి చెందిన దుక్కిటెద్దు మంగళవారం వ్యవసాయభూముల వెంట మేతకై వెళ్లిన క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన తీగలకు తగిలి విద్యుద్ఘాతానికి గురైందని తెలిపారు. తమ వ్యవసాయానికి సహకరించే దుక్కిటెద్దు మృతి చెందడంతో ఇస్తారి కుటుంబం బోరున విలపించింది. కాగా మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం సదరు రైతును ఆదుకోవాలని సర్పంచ్ దారావత్ సరితబాలాజి విజ్ఞప్తి చేసారు.

## అక్రమ మద్యం కేసులో ముగ్గురు నిందితుల ఆరెస్టు

వరంగల్ క్రైం, ఆగష్టు 16, ప్రభాతవార్త
అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు బెల్ట్ షాపుల విక్రయదారులను ఇంతేజార్‌గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ ఆద్వర్యంలో అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 23410ల విలువ చేసే మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలుమంగళవారం వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడిస్తూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్మిపురం, వరంగల్ ఏరియాలో పెట్రోలింగ్ చేయుచుండగా, అంబి సదానందం, అంబి సురేష్, అంబి లతలు బెల్టు షాపులలో మద్యం అమ్మడానికి సంచులలో మద్యం సీసాలు తీసుకొని వెళ్తుండగా వారిని తనికీ చేసి వారి వదనద నుంచి అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసామన్నారు. అనధికార బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యక్రమాలు ఎవరి దృష్టికి వచ్చినా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:
అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులు మంగళవారం ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని జలగం నగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త బూరా నాగేశ్వరావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాగా నాయకులు ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. యువ నాయకురాలు వగ్గెల పూజ, ఎంపిటిసి సత్యవరపు తిరుమలలు ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు, చిన్నశెట్టి రామకృష్ణ, జల్లిపల్లి దేవరాజ్, బండారు మహేష్, తగరం రాజేష్, బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన దేశభక్తి,,!!



దమ్మపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:
స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా



జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో 11.30నిమిషాలకు ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయ గీతాన్ని ఆలపించారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో త్రివర్ణపతాకం ముందు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

## మెచ్చాను కలిసిన విశ్రాంత ఉద్యోగులు

దమ్మపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:



మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కమిటీ నియామకం ఇటీవల జరిగింది. మంగళవారం శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావును నూతన కమిటీ కలుసుకొని వినతిపత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనానికి చుట్టూ ప్రహరీగోడ నిర్మించుకునేందుకు తమ సహకారం కావాలని కోరగా జెఇతో మాట్లాడి ఎస్టిమేట్ వేయించి జిల్లా కలెక్టర్‌కు తెలిపి మంజూరి అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులుఅజయ్‌కుమార్, కార్యదర్శి సిహెచ్ సూర్యనారాయణ, వి రామచంద్రయ్య, వి నర్సింహారావు, సాంబయ్య, కొండా పద్మ, ప్రసాదరావు, లక్ష్మమ్మ, వీరబద్రం, ఎస్‌కె హైదర్ పాల్గొన్నారు.




# మహిళలు క్రియాశీలకంగా వ్యవహరించాలి

**-మణుగూరు ఏరియా సేవా**

**అధ్యక్షురాలు జక్కం వాణి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :*

దేశాభ్యుదయంలోనూ మహిళలు క్రియాశీలకంగా వ్యవహరించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు జక్కం వాణి అన్నారు. ఆమె మంగళవారం మణుగూరు ఏరియా బంగ్లాస్ పార్కు నందు ఇల్లందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పిలుపులో భాగంగా సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాలమేరకు స్వాతంత్ర్యభారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత్‌కా అమృత్



మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీవరకు నిర్వహించబడే కార్యక్రమాల్లో ఇల్లందు లేడీస్‌క్లబ్ మహిళలు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు లేడీస్‌క్లబ్ సెక్రటరీ అనిత, లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమానికి 2క్వింటాళ్ల బియ్యం, ఫర్నీచర్ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు జక్కం వాణి, లేడీస్‌క్లబ్ కార్యదర్శి అనిత, సభ్యులు వై.అనిత, భాస్కరి, సల్మా, స్వర్ణ, ప్రసన్న, ఆఫ్రోజ్, సరిత, శ్రీలత, నలిని, ఇంధిర, రాజేశ్వరి, భాగ్య, షబాన, ఫ్యానీ, సింగరేణి సేవాసమితి సభ్యులు నాసర్‌పాషా, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు షహనాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్యవజ్రోత్సవ వేడుకలు

**స్వాతంత్ర్య సమర యేధుల**

**కుటుంబానికి ఘన సన్మానం**

*పినపాక,ప్రభాతవార్త:*

మండలంలో అధికారలు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు యవకులు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో,నృత్యాలతో జాతీయ గీతాలను ఆలపించారు.అనంతరం 11.30 నిమిషాలకు సాముహిక జాతీయ గీతాలపన చేసి అమరులకు ఘననివాళులు అర్పించారు.మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కీర్తిశేషులు శాఖమూడి కిష్టయ్య సేవలను గుర్త చేసుకుంటు ఆయన సతీమణి వెంకట్రావమ్మ కు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏడూళ్ల బయ్యారం సిఐ రాజగోపాల్ మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా యువత చేడువ్యసనాలకు బానిసలు కాకుండా తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు వారిని మంచి నడవడికతో భాద్యతగా ఉండేలా ప్రొత్సహించాలని,ఇటివల మండలంలో మండలంలో కొంతమంది యువకులు గంజాయితో పట్టుబడటం జరిగిందని కాబట్టి తల్లి దండ్రులు ప్రజా ప్రతినిధులు బాద్యత గల పౌరులు ఇలాంటి అసంఘీక కార్యక్రమాలు తమ పరిసరాల్లో జరకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఎవరైన అలాంటి కార్యక్రమాలు పాల్పడి నట్లైతే పోలీసుశాఖ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమలలో ఎంపీపీ గుమ్మడి గాంధీ,స్థానిక తహశీల్దార్ విక్రమ్‌కమార్, ఎంపీడీఓ జీ శ్రీనివాసులు. ఎంపిఓ బత్తిని శ్రీనివాసరావు, ఏడూళ్ల బయ్యారం సిఐ రాజగోపాల్,ప్రభుత్వ వైధ్యులు శివకుమార్,పలు శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ ప్రైవేటు పాటశాలల విద్యార్థులు,నిర్వాహకులు పలు రాజకీయ పార్టీల నాయకులు తధితరులు పాల్గొన్నారు..

## ప్రతివిద్యార్థి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి

**-మణుగూరు సీఐ ముత్యం రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :*



ప్రతిఒక్క విద్యార్థి కష్టపడి చదివి ఉన్నతశిఖరాలు అధిరోహించాలని, చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు చక్కటిపేరు తేవాలని మణుగూరు సీఐ ముత్యం రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులోని మాంటిస్సోరి శ్రీసత్యభాస్కర ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను భోదిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు ఐ.మానస, ఎన్.స్నేహలతారెడ్డి, వై.భువనలకు పాఠశాల డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి తన తండ్రి ముల్లంగి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఒకొక్కరికి రూ.10వేల నగదు చొప్పున రూ.30వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మాధవి, ఎస్సై పురుషోత్తం, పాఠశాల డైరెక్టర్ ముల్లంగి శివారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిలో మేముసైతం

**జాతీయ గీతాన్ని ఆలపించిన**

**వ్యవసాయ కూలీలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కరకగూడెం మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన యువరైతు రామ టెంకి జయబాబు పోలంలో నాటు వేస్తున్న మహిళా రైతుకూలీలు తమదేశ భక్తిని చాటుకున్నారు.మంగళవారం ఉదయం 11:30 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాముహిక గీతాలపనలో భాగంగా వారు పనిచేస్తున్న వరిపోలంలో జాతీయగీతం అలపించి తమ దేశభక్తిని చాటుకున్నారు.



## కేజీబీవీల్లో ఇంటర్ తరగతులు

**ఉత్తర్వులు జారీ చేజిన విద్యాశాఖ**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి 37 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేస్తూ విద్యాశాఖ ప్రిన్స్‌పుల్ సెక్రెటరి వాకాటి కరుణ మంగళవారం ఉత్తర్వులు జారి చేశారు.2023:24 విద్యాసంవత్సరంలోకి ఈ ఉత్తర్వులు అమలలోకి వస్తాయని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రం లోనే అత్యంత మారుమూల మండలం అయినటువంటి పినపాక నియోజక వర్గంలోని కరకగూడెం కేజీబీవీ పాఠశాలకు కూడా ఈ అవకాశం దక్కడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

*మణుగూరు రూరల్,ఆగస్టు 16*
*ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో అత్యుత్తమ సేవలు,ప్రతిభ కనపర్చిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ దూరిశెట్టి అనుదీప్,ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు,జిల్లా ఎస్పీ వినిత్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. మణుగూరు మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ మాధవి,సీనియర్ అసిస్టెంట్ దండ .సరిత, ఎంపిడివో వీరబాబు,ఎంపివో పల్నాటి వెంకటేశ్వర్‌రావు, అనిల్, జి.రాజు, రాములు, వ్యవసాయ అధికారి. తాతారావు, ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి సూపరిండెంట్ గిరిప్రసాద్‌లతో పాటు ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న పోలీస్



అధికారులు స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మణుగూరు జి.శ్రీనివాసులు,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు(కడ్డీ), ఎఎస్సైలు నాగేశ్వరరావు, నిజాం అలీ,గద్దల లక్ష్మీనారాయణలు 2021-2022 సంవత్సరంలో ఉద్యోగ నిర్వాహణలో భాధ్యతాయుతంగా,కర్తవ్య నిర్వహణలో వారు చేసిన సేవలను గుర్తించి 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా సేవా పురస్కారం,ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా ఎక్స్‌లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థినీ శ్రీవిద్య జ్యోతిర్మయి తయారు చేసిన "సేఫ్ జర్నీ ఇన్ ఘాట్ రోడ్స్ ప్రాజెక్టు తయారు చేసినందుకు గాను ఉత్తమ ప్రశంసా పత్రాన్ని కల్టెకర్,అనుదీప్,విప్ రేగా చేతుల మీదుగా విద్యార్థునీ,ఎక్స్‌లెంట్ యాజమాన్యం అందుకున్నారు.



# విజయవంతమైన సామూహిక జాతీయ గీతాలాపన

***మధిర, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

వజ్రోత్సవ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన జాతీయ గీతాలాపన విజయవంతంగా సాగింది. అధికారుల సంయుక్తంగా ముందస్తు ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో ప్రదాన కూడళ్ళలైన తెలంగాణ తల్లి



విగ్రహం వద్ద అంబేద్కర్ సెంటర్ వైఎస్ఆర్ జంక్షన్ ఆత్కూరు రింగ్ రోడ్డు ప్రాంతాల్లో విద్యార్థుల, అధికారులు, ప్రజలు పాలుపంచుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆర్టీసీ బస్టాండ్ ప్రభుత్వ వైద్య వైద్యశాలలు గ్రామాలలోని ప్రభత్వ పాఠశాలలో ప్రైవేట్ విద్యా సంస్థలు గ్రామపంచాయితీ కార్యాలయాల వద్దనిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్



ఎంపీపీ, కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనకల్‌లో....

***బోనకల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

మంగళవారం మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామ పంచాయితీల్లో చేపట్టినసామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతమైంది. ఇక్కడి ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంను ఎంపీడీవో బొడేపూడి వేణుమాదవ్ , తహశీల్దార్ రావూరి రాధికల సంయుక్త ఆద్వరనయంలో దేశభక్తి ఉప్పొంగేలా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో 100లాది మంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.... దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వారినివారి కృషిని కారణాలను నేటి యువత క్షణంగా తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద సర్పంచులు, పంచాయితీ



కార్యదర్శులు స్వాతం త్ర్య భారత వజ్రోతనసవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పాల్గొంటున్నందు వల్లనే విజయవంతం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుబ్రహ్మణ్యశాస్త్రి, బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఎంఈవో ఇంద్రజ్యోతి, ఆర్ఐ లక్ష్మణ్, ఎటీఎం ఏపీవో, బోనకల్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కిరణ్, మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు గురుకుల పాఠశాలల విద్యార్థినీలు, అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, అన్ని రాజకీయ

# ఏపీజీవీబీ కలకోట బ్యాంకు సేవలు వినియోగించుకోండి

***బోనకల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంకు కలకోట బ్యాంకు మేనేజర్ బి ప్రదీఫ్‌కుమార్ అద్యక్షతన గ్రామ రైతులు డ్వాక్రా మహిళలతో అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్, ఎపీజీవీబీ ఆర్థిక వ్యవహారాల సలహాదారులు డి మోహన్‌రావు మాట్లాడుతూ.... పొదుపు ద్వారా పెన్షన్ పథకాలు ఉన్నాయని బ్యాంకు ఇన్సూరెన్స్‌లు పొదుపులు చేసుకున్నట్లయితే జీవన విధానం మెరుగుపడుతుందని సూచించారు. ప్రతిరూపాయిను పొదుపు ఏ మార్గంలో పొదుపు



చేసుకోవాలో ఆలోచన ప్రతి రావాలని సూచనచేశారు. మేనేజర్ ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ....సకాలంలో పంట రుణాలు తీసుకొని అసలు లేనప్పుడు ఏడాదిలోగా వడ్డీ చెల్లించే విధంగా రైతులు వెసులు బాటు చేసుకొని అధిక వడ్డీలు లేకఉండా చూసుకోవాలని కోరారు. ప్రతి రైతులు రుణ గ్రహిత ఇన్సూరెన్స్ పథకాలను వినియోగించుకోని రాయితీలు పొందే విధంగా బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కోరారు. సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ బ్యాంకు రుణాలుపై వచ్చేటువంటి రైతు ఇన్సూరెన్స్ పథకాలను రైతులకు ఉపయోగపడే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీజీవీబీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బి ప్రదీఫ్‌కుమార్, ఆర్థిక సలహాదారుడు డి మోహన్‌రావు, సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బ్యాంక్ మిత్ర శిరీష, రైతులు, డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గీతాలాపన

***చిన్నగూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:***

స్వాతంత్రోద్యమంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశభక్తిని చాటాలన్న లక్ష్యంతో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు చేపడుతుంది. దానిలో భాగంగానే మంగళవారం మండల కేంద్రంలోని దాశరథి సెంటర్లో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వతంత్ర్య భారతవజ్రోత్సవాలను పురస్కరించుకొని సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్ధార్ రామకృష్ణ వరప్రసాద్, పాల్గొన్నారు.

## ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుందాం

***దంతాలపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:***

స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ మంగళవారం మండల కేంద్రంలోని వరంగల్, ఖమ్మం, సూర్యాపేట వెళ్లే ప్రధాన జాతీయ రహదారి అంబేద్కర్ సెంటర్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుష్మిత రవీందర్, ఎంపీటీసి యాకన్న, ఎంపీడీవో గోవిందరావు, తహశీల్ధార్ కిషోర్ కుమార్, కార్యదర్శి అఫ్సర్ పాషా, ఎస్సై జగదీష్, రమేష్, అర్జున్, పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన

***మరిపెడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:***

వివిధ కూడళ్లలోని పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు ఎక్కడికక్కడే నిలుచొని సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. దీంతో ప్రధాన కూడళ్లన్ని సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, గుగులోతు సింధూర కుమారి, గుగులోతు అరుణ రాంబాబు, శారదా రవీందర్, మహేందర్ రెడ్డి, అచ్యుతరావు, వెంకన్న, శిరీష, పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



***మధిర, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

నల్గొండ జిల్లాలో న్యాయవాది గాదె విజయారెడ్డి హత్యాకాండను నిరసిసూనత వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని న్యాయవాదులు అందరూ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం న్యాయవాదుల విధుల బహిష్కరణలో భాగంగా మధిర కోర్టులో న్యాయవాదుల విధులను బహిష్కరించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు బి పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, బైరవపట్ల శ్రీనివాసరావు, రావలి రామరాజు, కట్ట పూర్ణచంద్రరావు, ఎం మధుసూదన్‌రావు, చింత గోపాల్, నెల్లూరు రవి, గంధం శ్రీనివాసారవు, మేడేపల్లి సతీష్, పళ్ళపోతుల కృష్ణారావు, పి శ్రీనివాసరావు, జింకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను సందర్శించిన నాయకులు

***కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త:***

మండలంలోని కస్తూర్భా హాస్టల్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపుడి అరుణ్‌కుమార్, మండలాధ్యక్షులు బిర్రు యుగంధర్ మంగళవారం సందర్శించారు. హాస్టల్‌లో ఆడుకునే స్థలం లేక ఇబ్బంది పడుతున్నారని ,పిల్లలకు వంట వండేవారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది లేక పూర్తి స్థాయిలో 200 మంది విద్యార్థులకు హాస్టల్‌లో కేవలం నలుగురు సిబ్బందితో భోజన వసతులు అవకతవకలు పడి అందించలేకపోతున్నారన్నారు.




## జాతీయ గీతాలాపన



***ఎర్రుపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

ఎర్రుపాలెం మండలం, గ్రామం రింగ్ రోడ్ సెంటర్‌లో 75వ స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలలో భాగంగా జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, స్థానిక ఎస్సై మేడా ప్రసాద్, చ జడ్పీటీసీ శీలం కవిత, ఎమ్మార్వో తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పండి సాంబశివరావు, స్థానిక సర్పంచ్ అప్పారావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య, పోలీస్ శాఖ సిబ్బంది, ఎంపీడీవో ఆపీస్ సిబ్బంది, ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది పాత్రికేయ మిత్రువర్యులు సకినివీడు సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు షేక్ మస్తాన్‌వలి, కిషోర్‌బాబు, కృష్ణారావు, కో ఆప్షన్ సభ్యులు బాబుషా, ఎర్రుపాలెం టౌన్ ప్రెసిడెంట్ చిన్నం రాము, నారాయణ, హుస్సైన్, హన్మంతరావు, సాంబశివరావు, తక్కెళ్ళపాటి వెంకటేశ్వర్లు, విద్యార్థులు, అధిక సంఖ్యలో మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ఆఫీసర్ యర్రగుంటకు రాష్టపతి గాలంటరీ పురస్కారం

***మధిర, ఆగస్టు 16, ప్రభాతవార్త :***



మధిర ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్‌గా పనిచేస్తుననన ఎర్రగుంట వెంకటేశ్వరరావుకు రాష్ట్రపతి క్యాలెండర్ ఈ సేవా అవార్డు దక్కింది. ప్రతి సంవత్సరం కేంద్రహోం శాఖ వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి ఇచ్చే ప్రెసిడెంట్ గాలంటరి సేవా మెడల్ అవార్డుకు జాతీయ స్థాయి ఫైర్ విభాగంలో తెలంగాణ నుండి ఇరువురిని ఎంపిక చేయగా వీరిలో ఎర్రగుంట ఒకరు. 1987 నుంచి నిర్విరామంగా ఎటువంటి మెడికల్ లీవ్ వాడకుండా 35ఏళ్ళు పూర్తి చేసుకుని విధి నిర్వహణలో ఎప్పుడు అలసత్వం లేకుండా పనిచేయడం ఇతనికి విధి నిర్వహణపై ఉన్న బాద్యతకు నిదర్శనం. మధిర నియోజకవర్గం మొత్తం మీద ఉన్న ఒకే ఒక ఫైర్ స్టేషన్ ని సమర్దవంతంగా నడుపుతూ ఎన్నో అగ్ని ప్రమాదాల నివారణకు తన సహచరుల సహాయంతో సేవలు అందిస్తూ పలువురు ప్రముఖుల ప్రశంసలతో ముందుకు సాగుతున్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది సహకారంతో ఒక అగ్ని ప్రమాదాలకే కాకుండా ప్రకృతి వైపరీత్యాలలోను రోడ్డు ప్రమాదాల్లోనూ సేవలు అందిస్తున్నారు. ప్రతి శుక్రవారం వివిధ పాఠశాలలకు వెళ్ళి వారికి అగ్ని ప్రమాదాలు ఏలా నివారించాలో డెమో ద్వారా చూపిస్తూ నియోజకవర్గ అధికారుల, వివిధ గ్రామాల ప్రజలమన్ననలను పొందారు. 2003లో ఫైర్ మ్యాన్‌గా విశిష్ట సేవలందించినందుకు కలెక్టర్‌చే ప్రశంసా పత్రం పొందారు. అదే విధంగా 2016లో కృష్ణ పుష్కరాల సందర్బంగా అందించిన సేవలకుగాను కలెక్టర్‌చే మరొకసారి ప్రశంసలు పొందారు. రాష్ట్రపతి పురస్కారానికి ఎంపికైన వెంకటేశ్వరరావును పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఫైర్ స్టేషన్ అధికారులు, పాత్రికేయమిత్రులు అబినందనలు తెలిపారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన



***మధిర, ఆగస్టు 16, ప్రభాతవార్త :***

మల్లారం గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి మంజూరు చేసిన రూ. 4లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. గ్రామంలో మిగిలిన రోడ్లను కూడా అతి తొందరలోనే పూర్తి చేసే బాద్యత తీసుకుంటానని అన్నారు.

# ఘనంగా జాతీయ గీతాలాపన

చుంచుపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

మండలంలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు మండల కేంద్రంలోని జీవీ మాల్, సీఎంఆర్ షాపింగ్ మాల్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్, ఎంపీపీ బాదావత్ శాంతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్‌ల ఆధ్వర్యంలో జాతీయ



గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, బిక్కసాని నాగేశ్వరరావు, సర్పంచ్ బాబురావు, బాదావత్ సుగుణ, ఉప సర్పంచ్ శ్రీను, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, కయ్యూం భాయ్, కృష్ణమోహన్, యూత్ తెరాస జనరల్ సెక్రటరీ బొమ్మిడి శ్రీకాంత్, శివ, సాగర్, బాదావత్ శ్రీకాంత్, సాగర్, శేఖర్, బబ్లూ, జీవీమాల్, సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యాలు, ఎస్ఆర్‌డీజీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో సామూహిక జాతీయ గీతాలాపన

కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తిన అయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ పేరుతో సంబురాలు జరుపుకుంటున్నారు. ఇక స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మంగళవారం సామూహిక గీతాలాపన చేయాలని పిలుపునిచ్చింది. ఈ నేపద్యంలో సింగరేని డైరెక్టర్ ఆపరేషన్స్ చంద్రశేఖర్, డైరెక్టర్ సత్యనారాయణరావులు పాల్గొని జనగణమన అంటూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరావు, కొండయ్య, కుమార్‌రెడ్డి, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ఎంఆర్‌జీకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## కేటీపీఎస్‌లో జాతీయ గీతాలాపన

పాల్వంచ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



పాల్వంచలోని కేటీపీఎష్ 5,6 దశల సీఈ రవీందర్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. జనగణమన అంటూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు మోక్షవీర్, కృష్ణ, వరప్రసాద్, అనీల్‌కుమార్, సుధాకర్, ఏఎస్‌వో రామారావు, ఏడీఈ రాధాకృష్ణ ఎస్‌పీఎఫ్ సీఐ శ్రీనివాస్‌లుపాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆశావర్కర్ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం పీహెచ్‌సీ మంగువాయిబాడువా సబ్‌సెంటర్ బైరాగులపాడు గ్రామంలో పనిచేస్తున్న ఆశావర్కర్ కళం రాజ్యం (58) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందింది. గత కొంతకాలంగా ఆశావర్కర్ రాజ్యం అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యం విషమించి మృతిచెందింది. ఆమె మృతి పట్ల వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పలువురు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు ఆమెకు శ్రద్ధాంజలి ఘటించి ఆమెకు కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా జాతీయ గీతాలాపన

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



సీఎం కేసీఆర్ ఆదేశానుసారం, ఎమ్మెల్యే వనమా వెంటేశ్వరరావు పిలుపు మేరకు మండలంలో జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు మండల కేంద్రంలోని హోండా షోరూం వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, బెటాలియన్ అధికారి రమణారెడ్డి, డాక్టర్ రవి, కొట్టి వెంకటేశ్వరరావు, జక్కుల సుందర్‌రావు, ఎంపీటీసీలు కొల్లు పద్మ, భద్రమ్మ, గోవిందు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రామారావు, ఎంపీవో శ్రీనివాసరావు, ఆర్ఐ రాంబాబు, ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, తాండ్ర కృష్ణారావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. కేంద్రంలోని



## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులు నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో ప్రతిభ కనపర్చారు. ప్రపంచం మొత్తం 66 ప్రాజెక్టుల్లో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని, మొత్తంగా ఆరు మొదటి బహుమతులు మాత్రమే ప్రపంచం మొత్తం వచ్చాయని, వాటిలో పాల్వంచకు కూడా రావడం గర్వించదగ్గ విషయమని పాఠశాల అధినేత శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో వారు విద్యార్థులను అభినందించారు. డీజీఎం చేతర్, ఆర్ఐ జయప్రకాష్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, నాగేశ్వరరావు, నాసా ఇంచార్జి నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయ్‌కి ఘననివాళి

భద్రాచలం, ప్రభాతవార్త :

దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పేయ్‌కి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యెర్రం రాజుబెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు నివాళులర్పించారు. మంగళవారం వాజ్‌పేయ్ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వాజ్‌పేయ్ ముక్కుసూటి నిర్ణయాలతో రాజకీయ దురంధురుడిగా దేశ రాజకీయాల్లో తనకంటూ చెరగని ముద్రవేసుకున్నారని, రాజనీతిజ్ఞుడిగా, సాహితి లోకానికి కవిగా, భాతర దేశానికి ప్రధానిగా సేవలందించారని కొనియాడారు. మండల ఉపాధ్యక్షులు సుదర్శన్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా మంగళవారం 11.30 గంటలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీఎస్పీ వెంకటేశ్వర బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఐ రాజు ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



సీఐ రాజు ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్‌ఏల నిరవధిక దీక్ష

కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక దీక్షకు బీఎంఎస్ జిల్లా కమిటీ, సింగరేణి కార్మిక సంఘ్ నాయకులు పూర్తి మద్దతు తెలిపారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వారి కోర్కెలను వెంటనే తీర్చాలని, స్కేల్ జీవో వెంటనే అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు వెంటనే పదోన్నతి ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వారికి వారసులకు ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రభాకర్, ఉట్ల గణేష్, నాగేశ్వరరావు, నిర్మల, మోహన్, ప్రవీణ్, పవన్‌లు పాల్గొన్నారు.



# మాతృశ్రీలో వందమంది గర్భిణీ స్త్రీలకు అభినందన సభ



ఖమ్మం వైద్యవిభాగం ప్రభాతవార్త :

ఖమ్మం పట్టణంలో మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో స్వతంత్ర భారత అమృత్యోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రంలో వారి సహకారంతో సంతానప్రాప్తి పొందిన వందమంది గర్భిణీలకు ప్రత్యేకంగా అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ వీరేశ్వర్ మాట్లాడుతూ..కేవలం జీవన శైలి మార్పు సూచించడం ద్వారా కొంతమందికి సరైన మందుల ద్వారా మరికొంత మందికి ఐవీఎఫ్, ఐయూఐ అనే ప్రక్రియ ద్వారా సంతాన ప్రాప్తి కలిగిందని అందరికీ కూడా తక్కువ సమయంలో సంతాన ప్రాప్తి కలిగిందని తెలిపారు.



మరికొందరికి అధిక ఖర్చుతో ఐవీఎఫ్ టెస్ట్‌ట్యూబ్ ప్రక్రియ అవసరం అయిందని ఈ ప్రక్రియను పలు రకాల నూతన వైద్య విధానాలతో కలిసి చేయడం జరిగిందని అన్నారు. ఈ సంస్థలో ఐవీఎఫ్ చికిత్స పొందిన వాళ్ళను కూడా అత్యధిక సక్సెస్ రేటు సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సంతాన సాఫల్య వైద్య నిపుణులు డాక్టర్‌నీరజ మాట్లాడుతూ..ఇంతమంది దంపతులకు సంతాన ప్రాప్తి కలగడంలో తాము పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా పవర్‌పయింట్ సహాయంతో వచ్చిన గర్భిణీలకు గర్భాధారణ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలని, ఎలాంటి వ్యాయామం చేయాలి, ఎలా కూర్చుకోవాలో పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పలు దంపతులు మాట్లాడుతూ..ఎక్కడెక్కడో ఎంతో ఖర్చు చేసి ప్రయత్నం చేసినప్పటికీ సంతాన ప్రాప్తి కలగలేదని మాతృశ్రీ సంతాన సాఫల్య కేంద్రానికి వచ్చిన తరువాత డాక్టర్ నీరజ చికిత్సతో అతి తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో సంతాన ప్రాప్తి కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతాన వైద్య నిపుణులు డాక్టర్ నీరజ, సంస్థ చైర్మన్ డాక్టర్ వీరేశ్వర్, ఎంబ్రియాలజిస్ట్ రాజేష్, అనాస్తియాలజిస్ట్ డాక్టర్ వెంకట్, రేడియాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్, సంస్థ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ హాల్‌లో కవి సమ్మేళనం

కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



భారత స్వాతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహం ఉత్సవాల్లో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్‌లో 'స్వాతంత్ర్య స్ఫూర్తి - వజ్రోత్సవ దీప్తి' అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డీపీఆర్‌వో శ్రీనివాసరావు ప్రారంభించారు. మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో వజ్రోత్సవం స్వేచ్ఛ భారతిని కీర్తించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, కళాకారులు, స్వాతంత్ర్యకాంక్షపై తమ కవితలు, దేశభక్తి గీతాలను ఆలపించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఆర్డీవో స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు అన్నామణి, సైదులు, కవులు దిల్దార్, కృష్ణమూర్తి, జయవాసు, రాగ రాజేశ్వరి, జగ్గుదాస్, హిమాంస, దూడల బుచ్చయ్య, తూముల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో జాతీయ గీతాలాపన

ములకలపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జగన్నాథపురం, ములకలపల్లి మెయిన్ సెంటర్లలో సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ట నాగమణి, ఎంపీటీసీ శనగ మోహరమణి, జగన్నాథపురం సర్పంచ్ గడ్డం భవాని, హిబ్రహీం, పామర్తి వెంకటేశ్వర్లు, కొమ్మల దుర్గాప్రసాద్, తాటి ప్రవీణ్, ఉస్మాన్ ఖాన్, కుంజ రాంబాబు, అంజి, బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, పుష్పాల చంద్రారావు, కొండవీటి రాజారావు, శనగపాటి రవి, బిక్కుమళ్ల సుధాకర్, యలమంచిలి సునీల్, బొంతు నందు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గీతాలాపన విజయవంతం

సుజాతనగర్, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన జాతీయ గీతాలాపన విజయవంతం అయింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలల విద్యార్థులు ర్యాలీగా తరలి వచ్చి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ జాతీయ గీతాలాపన చేశారు. సుజాతనగర్ మెయిన్ సెంటర్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. సీఐ రమాకాంత్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎస్సై పండుగ తిరుపతిరావు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు పాల్గొన్నారు.

# మండల అధికారులకు సన్మానం



ములకలపల్లి, ఆగస్టు 16 - ప్రభాతవార్త:

ఉత్తమ ఎంపీడీవోగా ములకలపల్లికి చెందిన చిన్న నాగేశ్వరరావును ప్రభుత్వం అవార్డు అందించిన నేపద్యంలో బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. స్వతంత్ర ఉత్సవాలు కోసం విశేష కృషి చేస్తున్న తహసీల్దార్ వీరభద్రం, ఎస్సై సురేష్‌ను సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సునీతా, కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రం, సునంద, మొహరా, మోరంపూడి అఆప్పరావు, అంజన్‌రావు, సీతారాములు, కొమరయ్య, అంజి, చంద్రరావు, రవిలు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

కొత్తగూడెం క్రైం, ఆగస్టు16 - ప్రభాతవార్త:



గోదావరి నది ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ అన్నారు. అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ సహాయం పొందాలని, 24/7 ప్రజలకు అందుబాటులో ఉండాలని పోలీసు అధికారులనరు ఆదేశించారు. మంగళవారం రాత్రికి భద్రాచలం వద్ద గోదావరికి 55 అడుగులకు నీరు చేరుకునే అవకాశం ఉందని, ఇప్పటికే సీడబ్ల్యూసీ రిపోర్టు ఇచ్చిందని అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని సున్నబట్టి, ఎం.కాశీనగరం, గంగోలు, చర్ల మండలంలోని దండుపేట కాలనీ, వీరాపురం, పెద్దిపల్లి, అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజర, రామచంద్రాపురం, బట్టమల్లయ్య గుంపు, కుమ్మరిగూడెం, కింది గుంపు, టేకులగుట్ట, మణుగూరు మండలంలోని చిన్నరాయిగూడెం, కమలాపురం, అన్నారం గ్రామాల ప్రజలు పోలీసు వారి సూచనలను తప్పక పాటించాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారులు ఈ సమయంలో నదులలో, చెరువుల్లో వేటకు వెళ్లొద్దని కోరారు.

## ఆయుష్ ఆరోగ్యకర దీపికను ఆవిష్కరించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆయుష్ ఆరోగ్యకరదీపికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఆయుర్వేధ వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ జి.అరుణ, మణుగూరు వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వీఆర్ఏలు వినతిపత్రం అందజేత

కరకగూడెం,ప్రభాతవార్త:




మండల పరిధిలో తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 23వ రోజు గాంధీ విగ్రహానికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. 1.వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను విడుదల చేసి వెంటనే అమలు పర్చాలి.2 అర్హత కల్గిన వీఆర్ఏలకు వెంటనే పదోన్నతులు కల్పించాలి.3.55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వినతి పత్రంలో వివరించారు.

## ఉద్వేగ భరితంగా జనగణమన

### దేశభక్తితో మురిసిన జనం

కరకగూడెం,ప్రభాతవార్త:



స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా సాముహిక జాతీయ గీతాలాపన ఉద్వేగ భరితంగా జరిగింది. ప్రజలంతా ఒకేచోట ఏకమై జనగణమన గీతాన్ని ఆలపించారు. మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంటే ఒకే గొంతుకలో వినిపించిన జాతీయగీతంతో మండలం మురిసిపోయింది. ఆ ఒక్కక్షణం మండల ప్రజలు ఉద్వేగానికి లోనయ్యారు. ప్రతీ ఒక్కరి కళ్లు 75ఏళ్ల స్వాతంత్ర్యాన్ని గుర్తు చేసుకుంటూ చెమ్మగిల్లాయి. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల పోరాటాన్ని స్మరిస్తూ ప్రజలంతా జాతీయగీతాన్ని పాడారు. మండలంలోని అధికారలు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవతం చేశారు.




## సీపీఐ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలం, ప్రభాతవార్త :



సెప్టెంబర్ 4,5,6,7 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే సీపీఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పట్టణ పార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశం బల్లా సాయికుమార్ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. సమాజంలో కార్మికవర్గం పేదల వర్గం, కష్టజీవుల పక్షాన పోరాడే సీపీఐ రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేయాలని, భవిష్యత్తు కర్తవ్యాల నిర్వహణ కొరకు సెప్టెంబర్ 4,5,6,7 తేదీల్లో శంషాబాద్‌లో రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ మూడవ మహాసభలు జరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు వేదిక కానున్నాయని అన్నారు. మహాసభల సందర్భంగా నాలుగవ తేదీన లక్షలాది మందితో శంషాబాద్‌లో బహిరంగ సభ ఉందని ప్రజలు ,కార్యకర్తలకు వేలాదిగా తరలివచ్చి బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అకోజు సునీల్, సీపీఐ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, బత్తుల నరసింహులు, దొడ్డిపట్ల శివప్రసాద్, పడిసిరి శ్రీనివాస్, హిమాం ఖాసీం, పందా సత్యానంద్, ముప్వా రామలక్ష్మి, బైరు వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం వాస్తవ్యులు ఏఎన్ఎం కరుణ, వారి కోడలు సుజాత, మనువడు జ్ఞానదీక్షిత్, చేతన్‌సాయి చేసిన ఆర్థిక సహాయంతో అమ్మవారికి అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం వాస్తవ్యులు గుండె వెంకటేశ్వరరావు, పద్మ వారి కుటుంబసభ్యులు, దుమ్ముగూడెం వాస్తవ్యులు అల్లాడి మంగరాజు, నాగలక్ష్మి దంపతులు, కుటుంబసభ్యులు ఇచ్చిన ఆర్థిక సహాయంతో అమ్మవారికి ప్రసాద కార్యక్రమాలు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో జాతీయ గీతాలాపణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు దుమ్ముగూడెంమండలంలోని పలు గ్రామాలలో ఉదయం 11.30 నిమిషాలకు ప్రజలు జాతీయ గీతాలాపణను చేశారు. దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో విద్యార్థులు ప్రజలతో జాతీయ గీతాన్ని ఆలపించారు.

**-పర్ణశాలలో**

పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆద్వర్యంలో పర్ణశాలలోని జాతీయ గీతాలాపణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తెల్లం వరలక్ష్మి మాట్లాడుతూ .. మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్య ఫలాలని, భారతదేశంలో స్వాతంత్ర్యంగా జీవిస్తున్నామంటే ఆనాటి మహనీయుల త్యాగఫలితమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి, ఉపసర్పంచ్ వాగే ఖాదర్‌బాబు, వాగే రాజేశ్వరి, చర్ల జడ్పీటీసీ ఇర్పా శాంత, తెల్లం హరికృష్ణ, పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

**-చిన్నఅరుణాచలక్షేత్రం ఆధ్వర్యంలో**

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రం వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో నర్సాపురం నుండి తెలంగాణ, ఆంధ్ర బోర్డర్ వరకు జాతీయ పతాకాలతో పాదయాత్ర చేస్తూ ఉదయం 11.30 గంటలకు తెలంగాణ ఆంధ్రబోర్డర్ వద్ద జాతీయ గీతాన్ని ఆలపించారు.

# క్రమంగా పెరుగుతున్న గోదావరి



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నది వేగంగా పెరుగుతుంది. మంగళవారం రాత్రికి 54 అడుగులకు చేరుకోవచ్చునని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. సారపాక నుండి బూర్గంపహాడ్ వెళ్ళే రాష్ట్రీయ రహదారిపై వాహన రాకపోకలు బంద్ చేశారు. అలాగే సారపాక నుండి మణుగూరు వెళ్ళేందుకు ఉన్నటుంటి ఇరవెండి, రామచంద్రపురం రహదారి నీట మునిగింది. బూర్గంపహాడ్ నుండి రెడ్డిపాలెం వెళ్ళే రహదారిపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిపివేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పెట్రోల్‌బంకు వరకు వరద నీరు చేయడంతో గ్రామంలోని ప్రజలు, లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలను తహసిల్దార్ భగవాన్‌రెడ్డి అప్రమత్తం ఏసిర సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు సూచనలు జారీ చేశారు. అలాగే గత నెల రోజుల నుండి గోదావరి పెరుగుతూ, తగ్గుతూ రైతులను నిండా ముంచింది. గత నెల రోజులుగా 50 అడుగుల వరద నీటిలో రైతుల పంట పొలాలు నీట మునిగి ఇప్పటికే రైతులు నష్టపోయారు. నేటికి వరద ప్రవాహాల ప్రాంతాలలో అటు కిన్నెరసాని పరివాహ ప్రాంతాలలో రైతులు వేసిన పంట పొలాలు వరదలకు నీట మునగడంతో ఇప్పటికే రెండు సార్లు తీవ్రంగా నష్టపోయారు. మూడవ సారి వరదలతో రైతులు పూర్తిగా అప్పులపాలయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.



# మండలంలో ఉప్పొంగిన జాతీయ సమైఖ్యత

**-మండల కేంద్రంలో భారీ ఎత్తున**

**జన సందేహంతో**

**మారుమ్రోగిన జాతీయ గీతం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంతో మండల వ్యాప్తంగా జాతీయ సమాఖ్యత భావం ఉప్పొంగింది. మండల కేంద్రంలో తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన భారీ జన సమూహం మధ్య జరిగింది. మండల కేంద్రలంఒని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల విద్యార్థులు న్యూసెంచరీ పాఠశాల విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువత, గ్రామపెద్దలు, మహిళలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిపి సుమారు 3000ల మంది భారీ జన సందోహం మధ్య భక్తిని చాటుతూ జాతీయ గీతాలాపన చేశారు.



# ఎస్సీ లబ్దిదారులు ఆర్థికంగా ఎదగాలి

## కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు. ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఎస్సీ లబ్దిదారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ములుగు జిల్లాలో 12 మంది ఎస్సీ లబ్దిదారులకు తమ జీవనోపాధి కొరకు మొబైల్ టిఫిన్ సెంటర్ మంజూరు కాగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 7,83,000 ఒక్కొక్క యూనిట్ కు 60 శాతం సబ్సిడి, మిగతా రూపాయలు 40 శాతం బ్యాంకు లోను ద్వారా లబ్దిదారులకు లోన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ కారో ్పరేషన్ ద్వారా మంజూరు చేసి వ్యక్తిగత ఖాతాల్లో సబ్సిడీ రూపాయలు జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈడీ తుల రవి మాట్లాడుతూ మొబైల్ టిఫిన్ సెంటర్ మంజూరులో బ్యాంక్ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. కాగా ఈ సందర్భంగా లబ్దిదారులైన జన్ను సునీత తో కలెక్టర్ మాట్లాడి తగిన సలహాలు ఇచ్చారు.

# ఉత్తమ అవార్డు పొందిన ఉద్యోగులకు సన్మానం

**దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఉత్తమ అవార్డు పొందిన ఎంపిడివో కృష్ణప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్‌ను శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు ప్రజలు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగ్గం మహేందర్, ప్రధానోపాధ్యాయులు కర్నకంటి రాంమూర్తి ఉన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలిపే బాధ్యత ప్రతి ఒక్కరిది

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యులు మరియు సిబ్బందితో కలిసి సామూహిక జాతీయ గీతాలాపన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని యువతీయువకులకు ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలిపే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కోసం నాడు బలిదానాలు చేస్తే తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులైనారని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సంపన్నవర్గాల సంక్షేమం కోసం రాష్ట్రం పాటుపడుతుందన్నారు. ఒకే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ముక్తకంఠంతో జాతీయ గీతాలాపన చేసి దేశభక్తిని చాటేలా చేయడం గొప్ప ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# కేయూలో సామూహిక గీతాలాపన



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త:** భారత వజ్రోత్సవాలలో భాగంగా కేయూలో వివిధ కళాశాలలు, విభాగాలు, కార్యాలయాలు, సెక్షన్‌లలో సామూహిక జాతీయగీతాలాపన నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, పరీక్షలనియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని 11.30గంటలకు సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు.

అదేవిధంగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా బి.సురేష్‌లాల్ అర్ధశాస్త్రవిభాగంలో, కామర్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.వరలక్ష్మి, ఆచార్య కె.రాజిరెడ్డి, డాక్టర్ ఎస్.నరసింహచారి విద్యార్థులతో కలిసి, కేంద్ర గ్రంథాలయంలో ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.సుజాత, టి.జావేర్ విద్యార్థులతో కలిసి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు. స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా విశ్వవిద్యాలయ స్టేట్ ఆడిట్ విభాగంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఐ.రవి సారథ్యంలో ఉద్యోగులు త్రినాథ్ దత్తు, శ్రీకర్‌రెడ్డి, సునీల్‌కుమార్, జీవనజ్యోతి, వైకుంఠంతో కలిసి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు.

# గ్రామసమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సర్పంచ్

**శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** శాయంపేట మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్‌కు వార్డుసమస్యలు ఎన్నిమార్లు తెలిపినప్పటికీ సంవత్సరం గడుస్తున్నా సైడ్‌డ్రైనేజీ నిర్మించినప్పటికీ దానిపై డ్రాప్ వేయండి అని ఎన్నిమార్లు ఐదవ వార్డుకు చెందిన దూదిపాల రాజు సర్పంచ్‌కు విన్నవించినా కూడా స్పందించకుండా సాకులు చెబుతున్నాడన్నారు. గ్రామపంచాయతీలోనిధులు లేవని, మాకు ఇంతవరకు బిల్లురాలేదని, నీకు ఇబ్బంది ఉంటే మీ వార్డుకు మీరే అభివృద్ధి చేసుకోవాలని తప్ప నేనేం చేస్తాను అనిచెప్పడంతో రాజు వార్డుప్రజలతో కలిసి ఐదవ వార్డుకు వెళ్లే దారి బురదమయంగా మారడంతో మైలారం గ్రామంలో ఐదవ వార్డు ప్రజలు రోడ్డుపై సోమవారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, పిల్లలు రోడ్డువెంట నడవలేక జారి కిందపడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వార్డుకు వెళ్లే దారిపై మరమ్మతులు చేపట్టి వార్డుప్రజల ప్రాణాలు కాపాడాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు.



# విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు రాబట్టాలి

## డీఈఓ జి. పాణిని



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** విద్యా సంవత్సరం చివరి వరకు ప్రతి విద్యార్థికి వారి తరగతికి సంబంధించిన అభ్యసన ఫలితాలు రాబట్టాలని డీఈఓ జి. పాణిని అన్నారు. మండలంలోని జంగాలపల్లి మండల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలోని 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బేస్ లైన్ పరీక్ష నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. పాఠశాలలో 144 రోజులు విధిగా బోధన చేయాలని, విద్యార్థుల్లో ఆశించిన ఫలితాలను రాబట్టాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు ములుగు వెలుగు యాప్ ద్వారా తప్పక అటెండెన్స్ వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు వీరెందర్, సుధాకర్, వీరభద్రయ్య, హమీద్, రవీందర్, మహందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీగా బుచ్చిరెడ్డిపల్లి



**నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త** మడలంలోని బుచ్చిరెడ్డి పల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఇటీవల పంచాయతీ రాజ్‌శాఖ ఎంపిక చేయడంతో ఆగస్టు 15 పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ సర్పంచ్ లునావత్ వెంకన్నకు జిల్లా కలెక్టర్ గోపి, ప్రభుత్వ సలహాదారు జీఆర్.రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రతి గ్రామం బుచ్చిరెడ్డి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ముమ్ముందుకు సాగాల కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నుపునేని నరేందర్, బుచ్చిరెడ్డి పల్లి గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఏపిఎంగా రవి కుమార్

**పలిమెల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఏపిఎంగా పలిమెల మండల ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్న ఇందారపు రవి కుమార్ ఎంపికయ్యారు. ఐకేపి డిఆర్‌డిఏలో ఉత్తమ ఏపిఎంగా బ్యాంకు లింకేజీ బెస్ట్ అచీవ్మేంట్‌గా స్వయంశక్తి సంఘాలకు 82శాతం లోన్స్ ప్పించినందుకు గాను ఉత్తమ ఏపిఎంగా ఎంపికయ్యారు. కాగా సోమవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రవి కుమార్‌కు రూ.66వేల విలువ గల ల్యాబ్‌టాప్‌తో పాటు అవార్డును కలెక్టర్ భవేశ్ మిశ్రా, రిటైర్ట్ ఐఏఎస్ అధికారి రాజీవ్ శర్మ, అదనపు కలెక్టర్ దివాకర చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఏపిఎంగా ఎంపిక కావడం పట్ల రవి కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఇల్లెందులో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన

**- భారతదేశ ఆకారంలో జనసమూహం**

**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పట్టణ ప్రజలు**

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడకలలో భాగంగా ఇల్లెందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జేకే కాలనీలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో సామూహిక జాతీయ గీతాలాపన ఘనంగా నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వజ్రోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తుంది. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు పాల్గొని



మాట్లాడారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించినందుకు పురపాలక సంఘాన్ని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో భాగస్వాములు అయిన వారందరినీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి క్రీడా మైదానంలో భారతదేశ ఆకారంలో ప్రజలు నిల్చొని సరిగ్గా 11.30 గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో ఇల్లెందు



డిఎస్‌పి రమణమూర్తి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, సీఐ బానోత్ రాజు, మున్సిపల్ ఏఈ శంకర్, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, మెఫ్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## క్యాంపు కార్యాలయంలోనే సామూహిక జాతీయ గీతం ఆలాపన



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం సామూహిక జాతీయ గీతాన్ని తన క్యాంపు కార్యాలయంలోనే ఆలపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా చేపట్టిన సామూహిక జాతీయ గీతాన్ని సరిగ్గా 11.30 గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించారు. తన కార్యాలయ సిబ్బంది, గన్‌మెన్లు, ఇతర సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

# ప్రతిధ్వనించిన జాతీయగీతాలాపన

*గుండాల, ఆగస్టు 16 ప్రభాతవార్త :*
మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గాంధీ విగ్రహంవద్ద మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని ఒక్కసారిగా జాతీయ గీతాన్ని ఆలపించడంతో నలువీధులు ప్రతిధ్వనించాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు 11 గంటల 30 నిమిషాలకు అధికార్లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గాంధీ సెంటర్‌లో అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ముందుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సామూహిక జాతీయగీతాలపన కార్యక్రమం నిర్వహించే ప్రధాన రహదారి, గాంధీ సెంటర్‌లో బాంబ్ స్కాడ్‌తో సిఐ కరుణాకర్,



ఎస్ఐ రాజశేఖర్‌లు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికార్లు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల్లో జాతీయ గీతాలాపన



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని గనులు, కార్యాలయాల్లో మంగళవారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో, జేకే-5 గనిలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కోయగూడెం ఉపరితలగనిలో మల్లారపు మల్లయ్య ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.

# జాతీయగీతం ఆలాపనతో దేశభక్తిని చాటారు

*గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:*
ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 20గ్రామపంచాయితీలలోని అన్ని గ్రామాలు, ఆయా పంచాయితీ సర్పంచులు, ఉపసర్పంచులు, పాలకమండల, కార్యదర్శులు గ్రామస్తులతో కలిసి మంగళవారం ఉదయం గం.11.30లకు మువ్వన్నెల జెండాలను చేతభూని క్రమశిక్షణలో నిలబడి జాతీయ గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. మర్రిగూడెం గ్రామంలో జడ్పిటిసి జాటోత్ జాన్షిలక్ష్మి, మండల కేంద్రంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పాలకమండలి సభ్యులు, ఎంపిటిసిలు, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ ఈ.రాము, ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్, అద్యాపకులు, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల



ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు ప్రముఖులు, విద్యావేత్తలు, వైద్యఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశాసిబ్బంది, యువత, స్థానిక నెహ్రూసెంటర్‌లో 70మీటర్ల పొడవైన జాతీయ జెండాతో మానవహారం నిర్వహించి సామూహిక జాతీయగీతాలాపన చేశారు. మువ్వన్నెల జెండాలతో దేశ ఐక్యత, జాతీయతభావాన్ని చాటడం భవిష్యత్ తరాలకు భారతదేశ ఔనత్యాన్ని, దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన పోరాటపటిమలు చాటడం ప్రతి ఒక్కరు గర్వంగా చెప్పుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్షిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్‌ఛైర్మన్, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసి గుండెబోయిన నాగమణి, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, ఏఎంసి మాజిఛైర్మన్ భూక్య నాగేశ్వరావు, నాయకులు పానుగంటి రాదాకృష్ణ, కందునూరి శ్రీనివాస్, గిన్నారపు మురళి తారకరామారావు, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మండల అధికారులు, ఉపాద్యాయ సంఘాల నాయకులు మాళోత్ శివనాయక్, వ్యాపారస్తులు, యువత, విద్యార్థులు, తదితరులున్నారు.

## 18న సింగరేణిలో వాహనాల లక్కీడ్రా

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓపెన్ కాస్ట్‌లో 5 వాహనాల నిర్వహణ కొరకు టెండర్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆగస్టు 18న లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు ఏరియా యాజమాన్యం ప్రకటించింది. జూలై నెలలో సింగరేణి జేకే-5 ఓసీలో ఐదు వాహనాలకు టెండర్లు కోరుతూ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా టెండర్లు వేసిన వారి సమక్షంలో టెండర్ కమిటీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో 18న సాయంత్రం 4 గంటలకు లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టెండర్లు వేసిన అభ్యర్థులందరూ సకాలంలో హాజరుకావాలని యాజమాన్యం తెలిపింది.

## బిజెపి నాయకులపై టిఆర్ఎస్ దాడి అమానుషం

*గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:*
బిజెపి నాయకులపై టిఆర్ఎస్ నాయకులు రాళ్ళదాఢికి పాల్పడటం అమానుషమని భారతీయ జనతాపార్టి మైనార్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి, స్థానికులు రావూక విమల్‌కుమార్‌జైన్ తీవ్రంగా ఖండించారు. రాళ్ళతో దాఢి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు బిజెపి మండల అద్యక్షులు జస్వంత్ ఠాగూర్ ఆద్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పాలకుర్తి నియోజకవర్గ దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రజా సంగ్రామ యాత్రలో రాష్ట్రఅద్యక్షులు బండి సంజయ్, నాయకుల వాహనాలపై తెరాస మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ప్రోద్భలంతోనే టిఆర్ఎస్ గుండాలు రాళ్ళదాఢికి పాల్పడినారని ఆరోపించారు.

మహిళానాయకురాలు అని చూడకుండా వారివాహనాలపై కూడ రాళ్ళతో దాఢి చేసి వాహనాలను ద్వంసం చేశారని, రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో బిజెపి పార్టి బలపడుతుందని ఒంట్లో భయం చొచ్చుకుందని, ఎన్ని ఆటంకాలకు పాల్పడినా సంగ్రామయాత్ర ఆగదన్నారు. దాఢులకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి నాగేంద్రబాబు. గూగుల్‌దేవా, మంగలి సందీప్, రాజశేఖర్, బుచ్చిబాబు, తదితరులున్నారు.

## విలువ కట్టలేని మాతృప్రేమను చాటిన తల్లివానరం

*గార్ల, ఆగష్టు16 ప్రభాతవార్త:*



చనిపోయిన తన కోతిపిల్లను బ్రతికే ఉందని బ్రమలో దూరం చేసుకోలేక ఏంచేయాలో తెలియక పొత్తికడుపుతో మోస్తు తిరుగుతు మాతృప్రేమను చాటుతున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల క్రితం తన పిల్లవానరం చెట్టుపై నుండి పడి మృతిచెందిందని, దురువాసన వస్తున్నా తల్లివానరం తనపిల్లను మోస్తు దిగులుగా బిక్కమోఖంతో తిరుగుతన్న తల్లికోతిని చూసి పలువురు కంటతడిపెట్టుకున్నారు. మృతిచెందినా తనపిల్లను వదులుకోలేక వెంట తిప్పుకుంటు మాతృప్రేమను చాటుకుందని అన్నారు. తల్లిపడుతున్న ఆవేధనను స్థానికులు చూస్తుండిపోయారు.

## గ్రామీణ పేదిరక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించాలి

*రాయపర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త*
గ్రామీణ ప్రాంతాల్లో పేదిరక నిర్మూలన కోసం పేదల అవసరాలను గుర్తించి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు తగిన పక్కా ప్రణాళికలు రూపొందించుటకు వీవోల ప్రతినిధులు గ్రామైఖ్య సంఘాల వీవోఏ సహాయకులు కృషి చేయాలని డీ(నాన్‌ఫామ్‌విభాగం) జిల్లా ప్రాజె మేనేజర్‌భవాని అన్నారు. మండల కేంద్రంలో బృందావన ఎంఎస్ మహిళా మండల సమైక్య కార్యాలయంలో వీవో ప్రతినిధులకు సహాయకులకు జీపీడీపీ గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీఎం భవాని, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో లైన్ డిపార్ట్‌మెంట్ల సిబ్బంది సమన్వయ సహకారంతో వీపీఆర్‌పి ప్రణాళికలు గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే గ్రామ సభల్లో సమర్పించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జీపీడీపీ ప్రణాళికలను ఆన్‌లైన్లో నమోదు చేసే విధానాన్ని ఏపీఎం, సీసీలు, వీవో ప్రతినిధులకు వివరించారు.

# పంచాయతీ అధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆదేశానుసారం, స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 11.30నిమిషాలకు భారత పౌరులందరూ సామూహిక జాతీయ గీతాలాపన స్థానిక గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో చేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల సిబ్బంది అంతా ప్రధాన కూడలి పంచాయితీ కార్యాలయం ఎదురుగా నిలబడి, జాతీయ జెండాకు వందనం చేస్తూ పాయింట్ మినిట్‌లో స్పష్టతగా 11.30 నిమిషాలకే జాతీయ



గీతాలాపన సామూహికంగా చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా భారతీయ మువ్వన్నెల జెండా రెపరెపలు చూసి దుకాణదారులు, పాదచారులు, ఆటో డ్రైవర్స్ సైతం నిలబడి 58 సెకన్లపాటు జాతీయగీతాన్ని ఆలకించారు. ఈ సంబరాలను తిలకించిన ప్రతివారు ఆనందంగా ముందుకు సాగారు. పంచాయితీ అధికారి పసుపులేటి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తహశీల్దార్ స్వామి, ఏయస్ఐ ప్రతాపరెడ్డి, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, వైస్ సర్పంచ్ దారా యుగంధర్, యువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు, కార్మిక సంఘాల నాయకులు, వివిద రాజకీయపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో జిసిసి

**వజ్రోత్సవాలలో మేనేజర్ కు సత్కారం**

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

ఏజెన్సీ మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థను నిబద్దతో లాభాల భాటలో నడిపిస్తూ, అటు సంస్థకు, ఇటు ప్రభుత్వానికి మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెడుతున్న దమ్మపేట జిసిసి మేనేజర్ సుగ్గల నర్సింహారావు ను సోమవారం భద్రాచలంలో అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన వారిని సంస్థ ఏపివో డేవిడ్ రాజు ఉత్తమ మేనేజర్ అవార్డు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలో జిసిసి కార్యాలయ సిబ్బంది, హమాలీ వర్కర్స్ యూనియన్, సేల్స్‌మేన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఠామేస్త్రి బోగి సత్యం మాట్లాడుతూ జిసిసి కార్యాలయాన్ని. సంస్థను అన్ని విదాలుగా క్రమబద్ధీకరించడంలో మేనేజర్ నర్సింహారావు చేసిన కృషికి తగిన గుర్తింపు లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. దాన్యం కొనుగోలు సేవలు, రేషన్‌షాపు అమ్మకాల శాతం, అటవీ ఉత్పత్తుల కొనుగోలు ,మార్కెటింగ్ , వంటి అనేక కార్యక్రమాలలో ప్రామాణీకాలను పెంచినందుకు,హిందూ ధర్మాన్ని కాపాడాలనే సంకల్పంతో గ్రామస్థుల సహకారంతో గణపతి,



ఆంజనేయ స్వామి వార్ల ఆలయాన్ని పున:నిర్మాణం చేపట్టినందులకు, గిరిజన పెట్రోలు బంక్ మంజూరు చేయించి, దానిలో కూడా లాభసాటి వ్యాపారంతో సంస్థకు మంచి కీర్తిని సంపాదించినందుకు గుర్తింపు లభించిందని అన్నారు. కార్యక్రమంలో గణపతి దేవాలయ కమిటీ సభ్యులు జంగాల సర్వేశ్వరరావు, సేల్స్‌మేన్‌లు ధారా దర్మేంద్ర, తోట రాజు, పసుమర్తి నాగేశ్వరరావు, సీనియర్ అకౌంటెంట్ యార్లగడ్డ పోలారావు,మేకల రమేష్ నాయుడు, హమాలీ వర్కర్స్ నాయకులు సుధాపల్లి నాగరాజు, కందుకూరి వీర్రాజు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# జాతీయ గీతంతో మార్మోగిన పేట

**-పేటలో విజయవంతంగా జాతీయ గీతాలాపన-పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర్య ద్విసప్తాహ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా అశ్వారావుపేట పట్టణం, మండలంలోని పలు గ్రామాలు జాతీయ గీతాలాపనతో మారుమ్రోగింది. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ క్రమంలో 11.30కి ఎక్కడివారు అక్కడే నిలబడి త్రివర్ణ పతాకాన్ని నమస్కరిస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపులో భాగంగా అశ్వారావుపేటలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగిందని అన్నారు. దేశంపై ఉన్న భక్తిని మారుమ్రోగేలా అశ్వారావుపేట వాసులు జాతీయ గీతాన్ని ఆలపించారన్నారు. సిఐ బాలకృష్ణ, ఎస్ఐ చల్లా అరుణల ఆధ్వర్యంలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు పడకుండా సిబ్బందితో చర్యలు చేపట్టారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో నిర్వహించిన ప్రదర్శలు అలరించాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను అన్ని శాఖల అధికారులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, నాయకులకు, ప్రజాప్రతి



నిధులకు ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

అదే విధంగా మండలంలోని వినాయకపురం గ్రామ ప్రదాన సెంటర్‌లో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. 11.30కి విద్యార్థులు, గ్రామస్థులు, నాయకులు, అధికారులు తదితరులు జనగణమన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో తెరాస



నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. వేదాంతపురం గ్రామంలో సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాశీకళాస్త్రి, వార్డు



సభ్యులు పాల్గొన్నారు. పట్టణంలో దియేటర్‌లో, దుకాణాల వద్ద, ఇతర కూడలిలో కూడా జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు.

## పేస్కేల్ అమలుచేస్తూ జీవో విడుదలచేయాలి

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

విఆర్ఎలకు పేస్కేల్ అమలు చేస్తూ సంబంధిత జీవో వెంటనే విడుదల చేయాలని సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద పలు డిమాండ్ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకోగా విఆర్ఎలు శిబిరం నుండి స్థానిక రింగ్‌రోడ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వరకూ వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఇన్నిరోజులుగా విఆర్ఎలు సమ్మెచేస్తున్న చర్చలకు పిలవకపోవడం అన్యాయమన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పేస్కేల్ అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఊకే రమేష్, దాసరి శ్రీను, సత్యనారాయణ, నాగలక్ష్మి, ఏసు తదితరులు పాల్గొన్నారు.




## పండగసందడిగా కార్డుల పంపిణీ



*దమ్మపేట రూరల్ ,ఆగష్టు16 ప్రభాతవార్త :*

పండగవాతావరణంలో మాజీ యంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుమార్తె స్వప్నిరెడ్డి వివాహ వేడుకల ఆహ్వాన పత్రాలను వాడవాడలా పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 31 పంచాయితీలలో పొంగులేటి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు గత 15 రోజుల నుండి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టి డప్పు,వాయిద్యాలతో ప్రతి ఇంటికి వివాహ కార్డును, వివాహ కానుక గోడగడియారాన్ని ప్రజలకు అందించారు. ఇప్పటి వరకు ఎన్నడూ లేనివిధంగా ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పొంగులేటి కి ప్రజలు ఫిధా అవుతున్నారని అభిమానులు ఉత్సాహంతో తెలిపారు. పొంగులేటి కుమార్తె స్వప్నిరెడ్డి వివాహం ఈ నెల 12 న విదేశాలలో జరగగా, ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన వివాహ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆకాంక్షిస్తూ ప్రతి వాడలో ఈ పంపినీ కార్యక్రమం చేపట్టారు. నేటితో కార్డుల పంపిణీ ముగిసింది. మొత్తం 14వేల 600 కార్డులు, గోడ గడియారాలు, పంపిణీ జరిగినట్లు ప్రోగాం కన్వీనర్ దారా యుగంధర్ తెలిపారు.ప్రతతి పంచాయితీలో అందుబాటులో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, యర్లగొర్ల రాధాకృష్ణ, సాయిల నర్సింహారావు, పర్వతనేని ప్రసాద్, చామర్తి గోపి శాస్త్రి, రావు పండుబాబు, తోట రాజు, అంకత మహేశ్వరరావులు పంపిణీ చేశారు.

## తహశీల్దార్‌కు అవార్డు

*దమ్మపేట రూరల్ ,ఆగష్టు16 ప్రభాతవార్త : ఎ*



తహశీల్దార్ స్వామికి భద్రాద్రి జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో ఉత్తమ తహశీల్దార్ అవార్డు ను కలక్టర్ అనుదీప్, యస్పీ వినీత్ జి, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు చేతుల మీదుగా అవార్డు గ్రహించారు. తహశీల్దార్ కు ప్రభుత్వ సత్కారం రావడం పట్ల జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల అధికారులు యంపిడివో చంద్రశేఖర్‌రావు, పశువైద్యులు డాక్టర్ మన్యం రమేష్‌బాబు, పసుపులేటి కృష్ణ, రైతులు దారా రమేష్, దారా యుగంధర్, గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసరావు, దారా మల్లిఖార్జునరావు, పసుమర్తి రామభద్రరావు తదితరులు అభినందించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి



*అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 16 ప్రభాతవార్త:*

75వ స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో నృత్యప్రదర్శన చేసి అబ్బురపరచిన విద్యార్థులకు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో స్టేజ్‌పై పలు దేశభక్తి గేయాలను విద్యార్థులు ప్రదర్శించి అలరించారు. వీరికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తోకల హరీష్‌గుప్త, ఎస్ఐ అరుణ, ఇతర పాత్రికేయులతో కలిసి వాటర్‌బాటిల్స్ అందజేశారు.

## వరినాట్లు వేస్తూ జాతీయ గీతాలాపన చేసిన కూలీలు



కారేపల్లి, ఆగష్టు 16, ప్రబాతవార్త
స్వాతంత్ర్య వజ్రోత్స వాల్లో భాగంగా మంగళవారం దేశవ్యాప్త ంగా జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలం మాదారంలో వరినాట్లు వేస్తున్న కూలీలు జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. 11.30 గంటలకు సామూహికంగా జాతీయ గీతాలాపన చేయాలనే సందేశంలో భాగంగా మాదారం సమీపంలో వరినాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు తమ పనిని నిలుపుదల చేసి వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలలో ప్రజలు దేశభక్తిపై మమేకం అయ్యారనేది ఈ సంఘటన చెప్తుంది. ఈ కార్యక్రమంలో మేస్త్రీ కుర్రా నర్మదతోపాటు 30 మంది కూలీలు పాల్గొన్నారు.




# కారేపల్లిలో సామూహిక జాతీయ గీతాలాపన







ఫోటోనెం: 2,3,4
కారేపల్లి, ఆగష్టు 16, ప్రబాతవార్త
75వ సాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం కారేపల్లిలో సామూహికంగా ర్యాలీ నిర్వహించటంతోపాటు బస్టాండ్ సెంటర్‌లో జాతీయ గీతాలాపనలో పాల్గొన్నారు. బిసి కాలనీవాసులు జాతీయజెండాలతో ద్విచక్రవాహనాలు, ట్రాలీలతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సినిమా హాల్ సెంటర్ నుండి పెట్రోల్ బంక్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు దేశభక్తి గీతాలతో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల,సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపిటిసిలతోపాటు సర్పంచ్‌లు జాతీయ గీతాలాపన చేసారు. స వ్చ్ఛంద జాతీయ గీతాలాపనకు వచ్చిన బిసి కాలనీ వాసులను సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, అధికారులు అభినందించారు. రక్తదాన కార్యక్రమానికి సైతం ప్రజలు అత్యదిక సంఖ్యలో పాల్గొనాలని ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిదులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పోలీసు శాఖ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు గ్రామస్తులు బారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల విశిష్టతను వివరించారు.

# సామూహిక జాతీయ గీతాలాపనతో మారుమ్రోగిన వైరా

వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:
భారతావనిలో స్వాతంత్ర్య వజ్రోత్స వాలు



75సంవత్సరాలు పూర్తి చేసుకొని వజ్రోత్స వాలు జరుపుకుంటున్న వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా దేశభక్తిని పెంపొందించే విధంగా సామూమఇక జాతీయ గీతాలాపన వైరా మండలంలో అన్ని గ్రామాల్లో, వైరా పట్టణంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల విద్యాలయాలు సహాయ సహకారాలతో ముఖ్యంగా వైరా పురపాలక, పోలీస్‌శాఖ, వైద్య, విద్య, వైరా లయన్స్‌క్లబ్ అనేక రంగాల సహకారాలతో మంగళవారం 11.30 గంటలకు సామూహిక గీతాలాపన చేశారు. విద్యార్థులు, వ్యాపార వర్గాలు, రాజకీయ నాయకులు, మహిళలు, పెద్దలు ప్రజలందరూ కలిసి జాతీయ గీతాలాపనతో జనగణమన వైరాలో మారుమ్రోగింది. ప్రజలు ఆలాపనతో దేశభక్తిని చాటారు. మధిర క్రాస్ రోడ్డు పాత బస్టాండ్ సెంటర్, శాంతినగర్‌కు ప్రజలు రోడ్డుకు ఇరువైపులా నిలబడి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతఊ ఈ 75 సంవత్సరాలు వజ్రోత్స వాలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రతిఒక్కరూ కూడా దేశభక్తిని పెంపొందించుకొని దేశ సమగ్రతను, దేశ సమైక్యతను కాపాడాలని, రాబోయే రోజుల్లో దేశ అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు



అందించి తోడ్పడాలని ఈ సందర్భంగా వచ్చిన ప్రతిఒక్కరికీ సూచించారు. గీతాలాపన కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ కమీషనర్ వెంకటపతిరాజు, మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్, కట్టా కృష్ణార్జున్‌రావు, పసుపులేటి మోహన్‌రావు,



కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, కోఆప్షన్ సభ్యులు నూకల అన్నపూర్ణ, అప్పం సురేష్, లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ కాపా మురళీకృష్ణ, దార్ణ రాజశేఖర్, బాణాల వెంకటేశ్వరరావు, మోటపోతుల సురేష్, ఫణితి సైదులు, ఏదునూరి శ్రీనివాసరావు, షేక్ రహీం, పోలా శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు చింతోజు నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, నంబూరి మధు, కిషన్‌రాయ్, వుంద్రు శ్యామ్‌బాబు, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, సురేష్, తోటకూర శ్రీకాంత్, కాటేపల్లి రామకృష్ణ, ఏడునూతల బుచ్చిరామారావు, చక్రవర్తి, ఉయ్యూరు రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తాటిపూడిలో సామూహిక జాతీయ గీతాలాపన

వైరారూరల్,ఆగస్ట్16,ప్రభాతవార్త:
వైరా మండలం తాటిపూడి గ్రామం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహిస్తూ ప్రతిఒక్కరికి స్వాతంత్ర్యం రావడానికి గల కారణాలను వివరిస్తూ విద్యార్థుల్లో , ప్రజల్లో దేశ సమైక్యత భావాన్ని పెంపొందించాలని కోరారు. ముందుగా పెద్ద జాగీయ జెండాను చేతబట్టి ర్యాలీగా వచ్చి ఉదయం 11.30గంటలకు ప్రధాన కూడలిపై రహదారిని దిగ్బందం చేస్తూ విద్యార్థులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు సామూహికంగా త్రివర్ణ పతాకం సాక్షిగా ముక్త కంఠంతో జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యానందం, గ్రామ కార్యదర్శి వేణు, పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేందర్‌రావు, పి.రామచంద్రయ్య, నర్సింహారావు, దొడ్డా వరప్రసాద్,




ఎస్.రూప, కృష్ణకుమారి, గ్రామస్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన



వైరారూరల్,ఆగస్ట్16,ప్రభాతవార్త:
వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరైన రూ.5లక్షలతో సిసి రోడ్డుకు వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్నానాల లక్ష్మీపురం గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మిక రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి భారతి, వాసంశెట్టి ప్రసాద్, కొటూరి వెంకటేశ్వర్లు, మాదాసు ఎర్రన్న, పంచాయతీ మల్టీ పర్సస్ వర్కర్స్ షేక్ కరీం, సంగెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో సామూహిక జాతీయ గీతాలాపన



వైరారూరల్,ఆగస్ట్16,ప్రభాతవార్త:
వైరా మండలం రెబ్బవరం గ్రామంలో సామూహిక జాతీయ గీతాలాపనను మంగళవారం 11.30 గంటలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్షినమ, ఎంపిటిసి సౌజన్య, పంచాయతీ సెక్రటరీ నాగశ్రీ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు కోటిరెడ్డి, గ్రామస్థులు, ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాలలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఏఈ అనితకు అవార్డు

వైరా,ఆగస్ట్16,ప్రభాతవార్త:
75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మంలో మంత్రి



అజయ్‌కుమార్ చేతుల మీదుగా ఏఈ అనిత ఉత్తమ అధికారినిగా ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు. విధి నిర్వహణలో అనిత కనబరిచిన పని విధానాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆమెను ఉత్తమ అధికారినిగా గుర్తించారు. సోమవారం ఖమ్మంలో అందరి సమక్షంలో ఏఈ అనిత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# తల్లాడలో వెయ్యి అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

## మతాలకు అతీతంగా ర్యాలీలో పాల్గొన్న వివిధ వర్గాల ప్రజలు, ఎమ్మెల్యే సండ్ర





*తల్లాడ, ఆగష్టు 16, ప్రభాతవార్త*

వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. స్తానిక జిఎన్ఆర్ గార్డెన్ నుండి వెయ్యి అడుగుల జాతీయ జెండాతో విద్యార్దులు అధికారులు రాజకీయ నాయకులు పట్టుకుని ర్యాలీలో పాల్గొనగా అగ్రబాగాన ఎంఎల్ఏ సండ్రతోపాటు మతాలకు అతీతంగా ఆలయ పూజారులు, మసీదు ఇమామ్‌లు, పాస్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జై జవాన్, జై కిసాన్, బారత్‌మాతాకీ జై అంటూ ర్యాలీలో నినాదాలు చేసి రింగ్‌రోడ్డు సెంటర్‌కు చేరుకున్నారు అనంతరం ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తికావస్తుండగా ఉద్యమ చరిత్రను వక్రీకరించి మతం పేరిట స్వాతంత్ర్య ప్రతిష్టను దెబ్బతీసే విధంగా కొందరు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించి పచ్చని గ్రామాల్లో రాజకీయ లబ్ది కోసం హింసను ప్రేరిపిస్తున్నారని అన్నారు. ఆనాడు గాంధీ అహింసా సిద్దాంతంతో స్వాతంత్ర్యం తీసుకవచ్చారని గుర్తు చేసారు. ఈ సందర్బంగా ఇటీవల వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆటల పోటీలు నిర్వహించగా ఎంఎల్ఏ , ఆర్డీవో విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంధాలయసంస్త చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆర్‌డిఓ సూర్యనారాయణ, ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసి ప్రమీల, తెరాస మండల అద్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, రైతుబంధు మండల అద్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, ఎంఆర్వో గంటా శ్రీలత, ఎండివో రవీంద్రరెడ్డి, ఎస్ఐ పి సురేష్, తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎఓ ఎండి తాజుద్దీన్, ఎంపిటిసిలు దగ్గుల రఘుపతిరెడ్డి, చల్లా తిరుమలాదేవి, శీలం శ్రీనివాసరెడ్డి, శీలం కోటారెడ్డి, మారెళ్ల మమత, డిఎల్‌పివో వాసిరెడ్డి ప్రబాకర్‌రావు, తూము శ్రీనివాసరావు, బద్దం నిర్మల, ఒగుల శ్రీనివాసరెడ్డి, ఎంఇఓ దామోదర ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారి నవ్యకాంత్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిదులు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# పెనుబల్లిలో ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన





*పెనుబల్లి, ఆగష్టు 16, ప్రభాతవార్త ::*

మండల పరిధిలోని వీయం. బంజర్ రింగ్ సెంటర్లో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని లక్ష్య టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు దేశం కోసం, త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పిస్తూ, జాతీయ నాయకులను స్మరించుకుంటూ, పెద్ద కటౌట్లతో, చిన్నారులు దేశ నాయకులు, జాతీయ నాయకుల వేషధారణలతో, స్వాతంత్ర్య సమరయోధులు స్ఫూర్తిని కొనసాగిస్తూ, దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, దేశ సమైక్యత వర్ధిల్లాలి, బోలో స్వాతంత్ర్య భారత్‌కి జై.. మహాత్మాగాంధీకి జై.. అంటూ నినాదాలతో మారుమ్రోగిస్తూ, 75 మీటర్ల త్రివర్ణ పతాకంతో పెద్ద ఎత్తున ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిపి లక్కినేని అలైఖ్యా వినీల్, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిడిఓ మహాలక్ష్మితో పాటు రెవిన్యూ కార్యాలయం ఉద్యోగులు, మండల స్థానిక ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, వియం. బంజర్ సర్పంచ్, ఎంపిటిసిలు, విశ్రాంత ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యాపారస్తులు, ఆటో యూనియన్ సంఘాలు, మతాలకు, కులాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రోత్సవాలు విజయవంతం అవడానికి సహకరించిన ఎంపిడిఓ మహాలక్ష్మి, తహశీల్దార్ రమాదేవిలను ఘనంగా సన్మానించారు.

# కల్లూరులో సామూహిక జాతీయ గీతాలాపన





*కల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ఐదు ప్రాంతాలలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాలకవర్గం, పలు శాఖల అధికారులు ఐదు ప్రాంతాలలో కొత్త బస్టాండ్, అంబేద్కర్ బొమ్మ ఎదురుగా, కప్పలబంధం రోడ్, జిడిబి పల్లి క్రాస్ రోడ్ తదితర ప్రాంతాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో మంగళవారం ఉదయం గం. 11.30 నుండి 59 సెకండ్ల పాటు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆశా, అంగన్‌వాడీ, ఐకెపి పంచాయితి కార్యదర్శులు, సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కల్లూరు అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం**

కల్లూరు పట్టణ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మంగళవారం మానవహారం నిర్వహించి, సామూహిక జాతీయ గీతాలాపన ఆలపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, ఫారెస్ట్ అధికారిణి నాగమణి, ఎంపిటిసి కొండూరి కిరణ్ కుమార్, రామకృష్ణ, ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## కామేపల్లిలో వీఆర్‌ఏల ప్రదర్శన

*కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త:*

గత 24రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వీఆర్‌ఏలు మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షులు మానుకొండ సంపత్, నాగభూషణం, సురేష్, మోసం రవిలు మాట్లాడుతూ.... వీఆర్‌ఏలకు పేస్కేల్ జీవోను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పదోన్నతి కల్పించాలన్నారు. వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



# సత్తుపల్లి వార్త

## వికలాంగులకు,వితంతువులకు చీరలు,నగదు పంపిణీ



*తల్లాడ, ఆగష్టు 16, ప్రభాతవార్త*

విజయ స్వచ్ఛంధ సేవా సంస్త ఆద్వర్యంలో వికలాంగులకు, వితంతువులకు చీరలు, నగదును వితరణగా అందజేసారు. తల్లాడ మండల పరిదిలోని కొత్త వెంకటగిరికి చెందిన బొబ్బల శ్రీనివాసరావు భార్య విజయలక్ష్మీ కొంత కాలం క్రితం మృతి చెందాడు. విజయలక్ష్మీ జ్ఞాపకార్దం సందర్బంగా విజయ స్వచ ్ఛంధ సేవా సంస్త స్తాపించి 25 మంది వితంతువులకు చీరలు, 8 మంది వికలాంగులకు నగదును వితర ణగా అందజేసారు. వితంతువులకు, వికలాంగులకు తన భార్య పేర తస వంతు సహాయంగా అందజేయాలని ప్రారంభించినట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగునూరి సంతోషం, గ్రామ పెద్దలు మల్యాల బుచ్చయ్య, పాకాలపాటి పెద్ద వీరబద్రం, సత్తెనపల్లి వేలాద్రి, దమ్మాలపాటి ప్రకాషరావు, కుటుంబసబ్యులు ఏలూరు రమ్య, నల్లమోతు కళ్యాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపివో కొండపల్లి శ్రీదేవికి ఘన సన్మానం



*తల్లాడ, ఆగష్టు 16, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా సోమవారం ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ మండల పంచాయతీ అధికారిగా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కలెక్టర్ నుండి అవార్డు పొందిన కొండపల్లి శ్రీదేవిని ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంతటి ఘనత సాదించిన శ్రీదేవిని అభినందించి ఆమె సేవలను కొనియాడారు. పల్లె ప్రకృతివనంతోపాటు సిబ్బందితో సక్రమంగా పనిచేయించడంలో శ్రీదేవి చూపిన చోరవను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఆర్‌డిఓ సూర్యనారాయణ, ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసి ప్రమీల, తెరాస మండల అద్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, రైతుబంధు మండల అద్యక్షులు దుగ్గిదేవర వెంకట్‌లాల్, వైరా వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు దూపాటి భద్రరాజు, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, ఎంఆర్వో గంటా శ్రీలత, ఎండివో రవీంద్రరెడ్డి, ఎస్ఐ పి సురేష్, ఎంఇఓ దామోదర ప్రసాద్, వైద్యాధికారి నవ్యకాంత్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిదులు, పలువురు అబినందించారు.

## చదువుతోపాటు యువత క్రీడల్లోనూ రాణించాలి

*తల్లాడ, ఆగష్టు 16, ప్రభాతవార్త*



ప్రస్తుతం సమాజంలో యువకులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తల్లాడ ఎస్ఐ పి సురేష్ సూచించారు. వజ్రోత్సవ వేడుకల్లో మంగళవారం పోలీసు శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో రాణించిన అనేక మంది ఉన్నత స్తానాల్లో స్తిరపడ్డారని, క్రీడలు శారీరక దారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోమదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. మూడు రోజుల పాటు పోటీలు నిర్వహించి, 18న విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ నీలం కిరణ్, కానిస్టేబుల్ బాలాజీ, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక గీతాలాపన



తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : మహనీయుల పోరాటాలు, ప్రాణత్యాగాల ఫలితామే నేడు భారతీయులు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమని, స్వాతంత్ర్య సమరయోదుల స్పూర్తితో నేటి యువత దేశ గర్వించేలా ముందువెళ్ళాలని ఎంపీపీ బోడ మంగీలాల్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్స వాలలో భాగంగాతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారితలపెట్టిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ఉదయం 11.30 గంటలకు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అధికారులు, ప్రజలు,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు అధిక సంఖనయలో హాజరై జనగణమన గీతాన్ని ఆలపించారు. అలాగే ఆయాగ్రామాలలోని రహదారులపై ప్రయాణీకులు, వాహనదారులు, పాఠశాల విద్యార్ధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, సహా ప్రజలంతా ఎక్కడికక్కడే నిలబడి కుల,మత, వర్గ విభేదాలకు అతీతంగా సామూహిక గీతాలాపనలో పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, రైతుబందు సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ, తహశీల్దార్ డి పుల్లయ్య, ఎంపీడీవో జయరాం, ఎస్సై వరాల శ్రీనివాస్, కృష్ణ, ఏవో నాగిరెడ్డి, సీతారాంరెడ్డి, ఎంపీవో రాజేశ్వరి,ఏపీవో నర్సింహారావు, ఏపీఎం అలివేలు మంగ, సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు,అంబేద్కర్, గోళ్ళ రేణుకలు పాల్గొన్నారు.

# విజయవంతంగా సామూహిక జాతీయ గీతాలాపన

నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త: 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాలలో భాగంగా మంగళవారం నేలకొండపల్లి నందు తెలంగాణ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఉదయం గంటలు 11-30 నిమిషాలకు స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు స్దానిక ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు ఆధ్వర్యంలో ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్ధులు,



ఏఎన్ఎంలు, ఆశ వర కర్లు పెద్దఎత్తున జమకూడి జాతీయ గీతాలాపన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్‌లు దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మీ, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ బాజా నాగేశ్వరరావు, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాజపుత్ర శ్రీనివాససింగ్, వివిద రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో సామూహిక జాతీయ గీతాలాపన విజయవంతం

కామేపల్లి, ప్రభాతవార్త: కామేపల్లిలో మంగళవారం నిర్వహించిన సామూహిక జాతీయ గీత ఆలాపన కార్యక్రమం విజయవంతం అయింది.ప్రభుత్వ పిలుపు మేరకు అమరుల త్యాగాలను స్మరిస్తూ...దేశభక్తిని చాటుతూ సాంప్రదాయబద్ధంగా జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం, గోపాలపురం పల్లె ప్రకృతి వనం ఆవరణలో,గ్రామ పంచాయితీ



కార్యాలయంలో, డబుల్ బెడ్ రూం ఇండ్ల గృహ సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వందలాది మంది స్వచ్చందంగా పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు.ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను చేతబట్టి ఎక్కడివారు అక్కడే నిల్చొని గీతం ఆలపించారు.మండల కేంద్రం మువ్వెన్నెల జెండాలతో మురిసిపోయింది.సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్,పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్ సారథ్యంలో ఉదయం 11.30



గంటలకు గీత ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.పండుగ వాతావరణంలో కోలాహలంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించి కార్యక్రమంను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తాహశీల్దార్ జి.కృష్ణ, ఎంపీవో జీవిఎస్, డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్‌కుమార్, ఏవో బి.తారాదేవి, ఏపీవో ఏ.శ్రీరాణి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.అమరుల త్యాగాలను స్మరిస్తూ.... జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ....దేశభక్తిని చాటు తూ జాతీయ గీతాన్ని ఆలపించిన ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆంతోటి అచ్చయ్య, బిజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర భూ సంరక్షణ కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్, అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, హెచ్ఎం మస్తాన్, ఉపాధ్యాయులు రాజు, కాంట్రాక్టర్ రామల్ల రాంమూర్తి, మిషన్ భగీరథ గ్రిడ్ విభాగానికి చెందిన సిహెచ్ రమేష్, గోకినేపల్లి నాగరాజు, చల్లా లక్ష్మయ్య, నేరెళ్ళ



వెంకటేశ్వర్లు,బొరిగొర్ల వెంకటేశ్వర్లు, కనికరపు సంపత్, తమ్మిశెట్టి సంపత్‌కుమార్, దేవేండ్ల కొండ, పేరసాని సందీప్, ఎర్రబోయిన కిట్టు, చిల్లా సురేష్, గీతాంజలి విద్యాలయం విద్యార్థులు, ఉపాధ్యాయురాలు చిలుముల వెంకట రమణ,గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, అధికారులు, ఉద్యోగులు, పోలీసులు,సీసి పెరుగు మల్లయ్య, కేసగాని ప్రసాద్ పాల్గొన్నారు.తొలుత మిషన్ భగీరథ గ్రిడ్ కార్మికులు దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

# అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడండి

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని కాపాడాలని అఖిలపక్షం నాయకులు తిమ్మిడి హన్మంతరావు, కార్యాలయంలో తహశీల్దార్ డి పుల్లయ్యకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సుమారు 200ల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయినట్లు అఖిలపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. బచ్చోడులో సర్వే నెంబర్ 182- 419సర్వే నెంబరులో గల సుమారు 200ల ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమంగా ఆక్రమించుకొని కొంత మంది భూ అక్రమార్కులు సేద్యం చేసుకుంటున్నారని అప్పటికే సొంత భూములు ఉన్న రైతులు కూడా ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారని ఆరోపిస్తున్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి అన్యాక్రాం తమైన భూమిని సర్వే చేసి ప్రభ/త్వం స్వాదీన పరుచుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటినుండో బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రంలో గుర్తించాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వ భూములు లేవనే సాకుతో వేరే గ్రామాలకు నూతన మండలం వెళ్ళే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించకపోతే కేసీఆర్ రెవిన్యూ మంత్రి



కలెక్టర్‌కి తెలియజేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చోడు మండల సాధన కమిటి నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, తిమ్మిడి హన్మంతరావు, గొర్రె పాటి రమేష్, వేములపవల్లి మల్లికార్జున్, గుజ్జ రామకృష్ణ, సందు రాజు,సుంకరి సత్యనారా యణ, వెన్నబోయిన వెంకటరమణ, తోటరాజు, ఎన్నబోయిన రేణుక, నారెడ్డి లింగారెడ్డి, విజయ్ పాల్గొన్నారు.




# విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదవాలి

తిరుమలాయపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త : విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో ప్రణాళిక బద్దంగాచదివి ఉన్నత స్దానాలను అధిరోహించాలని ఉపాద్యాయులు సింగారపు జయరాం మంగళవారం పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలంలోని ముజాహిద్‌పురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కె వెంకటేశ్వరరావు, రమాదేవి దంపతులు వితరణగా అందజేసిన టై, బెల్టులు, ఐడి కార్డులను ఎ శ్రీనివాస్, రమణ దంపతులు వితరణగా బోజనం ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తూ సహకారాన్ని అందించిన దాతలకు అభినందనలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తెచ్చేలా చక్కటి భవిష్యత్‌ని నిర్మించుకోవాలని దాతలు సూచించారు. దాతల సేవా నిరతినికొనియాడుతూ గ్రామస్తులు దన్యవాదాలు తెలిపాఉ. అదే విధంగా కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాద్యాయులు సింగారపు జయరాంను విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్లూరియాకమ్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు నాగరాజు, కొండల్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉత్తమ పంచాయతీగా ముచ్చర్ల



కామేపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది.జిల్లా కేంద్రంలో నిర్వహించిన 75వ,స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఉత్తమ పంచాయితీ అవార్డును ఆ పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్‌కు అందజేశారు.పంచాయితీలో విరివిగామెక్కలు నాటడం,అభివృద్ధి, పంచాయితీకి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలిచిన అందుకు గాను ఉత్తమ పంచాయితీ అవార్డును అందజేశారు.కాగా పంచాయితీకి అవార్డు లభించడం పట్ల పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, ప్రతినిధులు,రాజకీయ పక్షాల శ్రేణులు,మండల వాసులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

# పొంగులేటి కూతురు రిసెప్షన్‌కు రండి అంటూ ప్లెక్సీలు ఏర్పాటు

తిరుమలాయపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త : మాజీ ఎంపీ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాధురిల దంపతుల కుమారెనత స్వప్నారెడ్డి,మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్‌రెడ్డిల మనవడైన అర్జున్‌రెడ్డితో ఈనెల 12వ తేదీన ఇండోనేషియా దేశంలో వివాహం జరుగుతున్న సందర్భంగా బుధవారం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్ వద్ద రిసెప్షన్ వేడుకకు హాజరుకావాలని మండల రైతుబందు సమితి కన్వీనర్ కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ శివరామకృష్ణ ఆద్వర్యంలో వివాహ రిసెప్షన్ వచ్చే ప్రజలకు స్వాగతం పలుకుతూ బారీ ఎత్తున ఆహ్వాన ప్లెక్సీలను మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎంతో ప్రజాదరణ ఉన్నమంచి వ్యక్తి అని ఆయన ప్రతి ఒక్కరికి సేవ చేసూనత ప్రజల మన్ననలు పొందాన్నారు. ఏమైనా కారణాలు చేత కార్డు అందని వారు తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి ఉప సర్పంచ్ సిరి, గద్దె ఉపేందర్, ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్ కో ఆప్షన్ సభ్యులు సైపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మారుమ్రోగిన జనగణమన గీతం

## -సుమారు 10వేలమందితో జాతీయ గీతాలాపన



**భద్రాచలం, ప్రభాతవార్త :**

76వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు 75 స్వాతంత్ర్య దినోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఉదయం 11.30 గంటలకు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు సామూహిక జాతీయ గీతాలాపన భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు, 141 కమాండెంట్ పాల్గొనగా .. పట్టణ ప్రముఖులు తెల్లం వెంకట్రావు, పాకాల దుర్గాప్రసాద్ సమక్షంలో నిర్వహించినట్లు పట్టణ సీ.ఐ నాగరాజురెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గీతాలాపణలో టిఎన్‌జీవోస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, క్లాత్ మార్చంట్స్, గోల్డ్ మార్చంట్స్, భవన నిర్మాణ సంఘం, హోటల్ అండ్ లాడ్జీ యాజమాన్యం, లేబర్ యూనియన్, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బంది, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవిక్లబ్, సేవ్ భద్రాద్రి, గ్రీన్‌భద్రాద్రి, వికాస తరంగిణి, రెడ్‌క్రాస్ సొసైటీ, నర్సింగ్ కళాశాల, బీఎడ్ కళాశాల, ఆటో యూనియన్, లారీ ట్రాన్స్‌పోర్ట్, ట్యాక్సీ కార్ యూనియన్, మిని ట్రాన్స్‌పోర్ట్ యూనియన్, మెడికల్ షాప్స్, ఫెర్టిజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మరియు స్కూల్, కళాశాలలోని విద్యార్ధిని, విద్యార్ధులు యూత్ పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యి సామూహిక జాతీయ గీతాలాపనను జయప్రదం చేశారు.



# భావితరాలకు సముజ్వల భారత్‌ను అందిద్ధాం

## - మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :**




భావితరాలకు సముజ్వల భారత్‌ను అందిద్ధామని మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పిలుపులో భాగంగా సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాలమేరకు స్వతంత్ర్యభారత్ వజ్రోత్సవాలను పురస్కరించుకొని భారత్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ఈ నెల 8నుంచి 22వ తేదీ వరకు నిర్వహించబడే కార్యక్రమాలను మణుగూరు ఏరియాలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా వినూత్నంగా ఆలోచించి జాతీయభక్తిని, శక్తిని చాటేలా తెలంగాణ ప్రజలందరూ నిర్వహించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు ఫిజిరాల్డ్, డి.వెంకటేశ్వర్లు, టీబీజీకేఎస్ ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, వెంగలరావు, సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ గీతాలాపన

## - పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, కలెక్టర్, ఎస్పీలు

**కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:**



సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతం అయింది. జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌లు పాల్గొని జిల్లా ప్రజలను అభినందించారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా



ప్రకాశం స్టేడియంలో ఉదయం 11.30 గంటలకు అందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. ద్వి సప్తాహంలో భాగంగా రెండు వారాల పాటు వజ్రోత్సవ కార్యక్రమాలు రోజుకొకటి చొప్పున చేపట్టి ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటూ దిగ్విజయం చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోనేరు చిన్ని, కౌన్సిలర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జనగణమనతో పులకించిన మణుగూరు

## - సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొన్న ప్రభుత్వవిప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు16 :**



భారతస్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మణుగూరు మండలవాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజలు ఎక్కడివారు అక్కడే నిలబడి జనగణమన గీతాన్ని ఆలపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తై 76వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11:30గంటలకు మణుగూరు మండల వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లెలు, పట్టణంలోని ప్రజలు ఒకేసమయంలో ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయగీతాన్ని ఆలపించారు. మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమంలో సుమారు 2వేల మంది విద్యార్థులతో పాటు పట్టణ ప్రజలు, పురప్రముఖులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత పెద్దఎత్తున తరలివచ్చి ఎక్కడివారు అక్కడే నిలబడి సామూహిక జాతీయ గీతాలాపన చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు తహశీల్దార్ కె.నాగరాజు, మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎస్సైలు పురుషోత్తం, రాజ్‌కుమార్, సర్పంచ్ బచ్చల భారతి, ప్రజాప్రతినిధులు, అన్నిపార్టీల నాయకులు, స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అద్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు





**కొత్తగూడెం, ఆగస్టు 16 - ప్రభాతవార్త:**

జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు, వారి సేవలకు అరుదైన గౌరవం దక్కింది. జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్‌ల చేతుల మీదుగా అధికారులకు ప్రశంసా పత్రాలు అందించారు. డీపీఆర్‌వో శ్రీనివాసరావు, అసిస్టెంట్ రాజేష్, డీఆర్‌డీవో కార్యాలయంలో పనిచేస్తున్న అడిషనల్ డీఆర్‌వో శ్రీలత, జిల్లా ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బానోత్ హరీష్‌లకు ఈ అవార్డులు అందాయి.



